నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా

ఇండియన్ కోస్ట్ గార్డ్ ఆధ్వర్యంలో ఘనంగా 'కోస్టల్ సాగర్ సురక్షిత సాగర్'

కాకినాడ, మేజర్ న్యూస్ : అంతర్జాతీయ తీర పరిశుభ్రత దినోత్సవ సందర్భంగా ఇండియన్ కోస్ట్ గార్డ్ ఆధ్వర్యంలో కోస్టల్ సాగర్ సురక్షిత సాగర్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కాకినాడ ఎన్టీఆర్ బీచ్ నందు ఇంటర్నేషనల్ కోస్టల్ కార్యక్రమానికి ఓయన్‌జిసి రిలైన్స్, ఈకో, ప్లాస్టిక్, ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, రోటరీ క్లబ్, అభాని, జెమిని, కోరమండల్, సీ పోర్ట్, ధరిత్రి రక్షిత సమితి సంఘం ముఖ్య అతిథులుగా విచ్చేసి వివిధ కంపెనీల ప్రతినిధుల ఉద్యోగులచే ప్లాస్టిక్ వాడుకానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఫ్లాగ్ అప్ చేసి బీచ్‌ను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాచీన కాలం నుంచి భారతీయులకు భూమాత పట్ల అపరిమితమైన గౌరవం ఉందన్నారు. అయితే నేడు భూమి, సముద్రం, ప్రకృతి, పట్ల ప్రజల్లో గౌరవం తగ్గుతుందని ఆయన అన్నారు. సముద్రాలు గతంలో కంటే వేగంగా క్షీణిస్తున్నాయి, అందువల్ల మనం సముద్రాలను కాపాడుకోవడం అత్యవసరమని అన్నారు. ఇప్పటికే ప్లాస్టిక్ వాడకం వల్ల ఋతుపవనాల్లో మార్పులు చోటుచేసుకుంటున్నాయని, ప్లాస్టిక్ వల్ల భూమి మాత్రమే కాదు మహాసముద్రాలు కూడా ప్లాస్టిక్ మయంగా మురికితో నిండిపోయాయని విచారణ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్యామ్ ఇనిస్టిస్యూట్ విద్యార్థులు, ఎన్సిసి విద్యార్థులు, కోస్ట్ గార్డ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రపురం అన్నివిధాల అభివృద్ధి చేస్తా

– కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

రామచంద్రాపురం, మేజర్ న్యూస్ : నియోజకవర్గంను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం రామచంద్రపురం పట్టణంలోని 12, 13, 14, 15, 16 వార్డుల్లో మంత్రి పర్యటించి రాష్ట్ర ప్రభుత్వం వంద రోజుల్లో అందించిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. వార్డుల్లో ఇంటింటికి తిరుగుతూ ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను అతికించి ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజలకు వివరించారు. 16వ వార్డు మున్సిపల్ ఓపెన్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన వంద రోజుల్లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేసిన మంచిని వివరించడానికి మీ ముందుకు వచ్చామన్నారు. 16,437 టీచర్ పోస్టులను భర్తీ చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మెగా డీఎస్సీ పై తొలి సంతకం చేశారన్నారు. ఇచ్చిన మాట తప్పకుండా సామాజిక పెంచలను 3000 నుంచి 4 వేలకు పెంచి .. పెంచిన వెయ్యి రూపాయలతో కలిపి జూలై నెలలో 7000 రూపాయలు పింఛన్గా అందించామన్నారు. సుమారు 65 లక్షల 18 వేల మందికి ప్రతినెలా పింఛను అందిస్తున్నామని పేర్కొన్నారు. వికలాంగుల పింఛన్లను 3000 నుంచి 6 వేలకు పెంచామని.. కిడ్నీ డయాలసిస్ దీర్ఘకాలిక వ్యాధులు మూలంగా బాధపడుతున్న బాధితులకు 10 వేల రూపాయలు పింఛన్ అందిస్తున్నామన్నారు. పూర్తిగా మంచానికే పరిమితమైన బాధితులకు 15 వేల రూపాయలు పింఛను ఇవ్వడం

ద్వారా వారి కుటుంబ బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వమే తీసుకుందని తెలిపారు. తొలి విడతలోనే సుమారు 100 అన్న క్యాంటీన్ ప్రారంభించి పూటకి కేవలం ఐదు రూపాయల తోనే అల్పాహారం , మధ్యాహ్నం సాయంత్రం భోజనం అందిస్తున్నామన్నారు. ప్రజలను పట్టిపీడిస్తున్న ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేశామని తెలిపారు. విజయవాడ ను వరద చుట్టుముట్టిన సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించి అధికారులు నాయకులను వరద సహాయక చర్యల్లో పాల్గొనేలా ఆదేశించారన్నారు. వరదలో చిక్కుకున్న కుటుంబాలకు టిఫిన్ రెండు పూటలా భోజనం అందించామన్నారు. వరదల మూలంగా పాడైన ఇళ్లను రోడ్లను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఫైర్ ఇంజన్లను విజయవాడకు తీసుకువచ్చి శుభ్రం చేసే కార్యక్రమం నిర్వహించారని తెలిపారు. పాడైన వెహికల్స్‌ను బాగు చేయించే విధంగా చర్యలు తీసుకున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విజయవాడ వరద బాధితులకు ప్రత్యేక ప్యాకేజీ కింద ఆర్థిక సహాయం ప్రకటించింది అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మీద నమ్మకం పై సుమారు 350 కోట్ల రూపాయలు స్వచ్ఛంద సంస్థలు, పారిశ్రామికవేత్తలు, ప్రజలు తదితరుల నుంచి విరాళాలు అందాయని అది కేవలం ముఖ్యమంత్రిపై ప్రజలకు ఉన్న నమ్మకంతో నే సాధ్యమైందన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్వయంగా 6 కోట్ల రూపాయలు విరాళం ఇచ్చారని గుర్తు చేశారు. రామచంద్రపురం నియోజకవర్గంలో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న చిన్నపిల్లలకు సత్యసాయి ట్రస్టు ద్వారా వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పేదల కోసం రామచంద్రాపురంలో అతి త్వరలో ఆసుపత్రిని నిర్మిస్తామని పేర్కొన్నారు. రామచంద్రపురం పట్టణంలోని 12,13, 14, 15, 16 వార్డుల్లో ఉన్న మురుగు కాలువలు రోడ్ల అభివృద్ధి మీద దృష్టి సారించడం జరిగిందని అతి త్వరలోనే కార్యరూపం దాల్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

16వ వార్డులోని మున్సిపల్ ఓపెన్ ఆడిటోరియంను ఆధునికరిస్తామని తెలిపారు. రామచంద్రపురం పట్టణంలో ఎకరం స్థలంలో మహిళలకు పిల్లలకు ప్రత్యేకంగా పార్కు ఏర్పాటు చేసి, వ్యాయామం చేసుకునేందుకు సామాగ్రి ఏర్పాటు, ఆ పార్కులో వాకింగ్ ట్రాక్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. రామచంద్రపురం నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గురజాడ అప్పారావు గొప్ప సంఘసంస్కర్త

– జిల్లా కలెక్టర్ షణ్మోహన్

కాకినాడ,మేజర్న్యూస్ : సమాజంలోని దురాచారాలను రూపుమాపేందుకు విశేష కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త గురజాడ వెంకట అప్పారావు అని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి పేర్కొన్నారు. నవయుగ వైతాళికుడు, మహాకవి, అభ్యుదయ కవితా పితామహుడిగా పేరుపొందిన గురజాడ వెంకట అప్పారావు 162వ జయంతిని పురస్కరించుకుని శనివారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్..జిల్లా రెవెన్యూ అధికారి డా.డి.తిప్పేనాయక్ తో కలిసి గురజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాలలో వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు, కన్యాశుల్కం, మూఢనమ్మకాలు వంటి దురాచారాలను నిర్మూలించేందుకు గురజాడ వెంకట అప్పారావు విశేష కృషి చేశారని కొనియాడారు. రచయితగా, సాహితీకారుడిగా, హేతువాదిగా, అభ్యుదయ కవిగా, సంఘసంస్కర్తగా ఆయన చేసిన రచనలు నేటికీ ప్రజల మన్నులు పొందుతున్నాయని ఆయన తెలిపారు. గొప్ప సంఘసంస్కర్తగా గురజాడ అప్పారావు సమాజానికి చేసిన సేవలను నేటి సమాజంలోని ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో రామ్మోహన్ రావు, వివిధ విభాగాల అధిపతులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గురజాడ వెంకట అప్పారావు జయంతి

చింతూరు, మేజర్ న్యూస్ : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో గురజాడ వెంకట అప్పారావు జయంతిని ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.రత్న మాణిక్యం తెలియజేసారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గురజాడ అప్పారావు సాహితీ వేత్తగా మిగిలిపోలేదని,గొప్ప సంఘ సంస్కర్తగా నిలిచారని, గురజాడ తెలుగు భాష ఉన్నంతవరకు జీవించి ఉంటారని, ఆధునిక మహిళకు నిర్వచనం చెప్పిన వ్యక్తి మన "గురజాడ" అన్నారు.

కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ముల్లి శేఖర్ మాట్లాడుతూ గురజాడ వెంకట అప్పారావు రచనలను వివరిస్తూ ముఖ్యంగా కన్యాశుల్కం నాటకం ఆనాటి ప్రజలపై ఎలాంటి ప్రభావం చూపించిందో చక్కగా వివరించారు. తెలుగు విభాగాదిపతి కె.శ్రీదేవి మాట్లాడుతూ అనేక కష్టాలు పడి విద్యను ఎలా అభ్యసించారో, తన రచనల ద్వారా సామాజిక పరివర్తనకు ప్రయత్నించిన "మహాకవి" అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జి.వెంకట్రావు, ఆర్.సి.హెచ్. నాగేశ్వరరావు, డా. వై.పద్మ, కె.శకుంతల. జి.హారతి, ఎస్.అప్పనమ్మ, కె. శైలజ, కె.శ్రీలక్ష్మి, ఆర్.మౌనిక, జి.సాయికుమార్, పి.అలివేలు, ప్రకాష్, శ్రీనివాసరావు, సుభద్ర మరియు అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

వాహనదారులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కార్యక్రమం

కాకినాడ, మేజర్ న్యూస్ : రోడ్డు ఆక్సిడెంట్‌లు తగ్గించాలనే ఉద్దేశంతో కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఉత్తర్వులు మేరకు మరియు కాకినాడ ఎస్‌డిపివో రఘువీర్ విష్ణు సారథ్యంలో, శనివారం సాయంత్రం కాకినాడ ట్రాఫిక్ పిఎస్-1 మరియు 2ల సిఐలు మసీద్ జంక్షన్ నందు రోడ్డుపై ప్రయాణిస్తున్న వాహనదారులకు మరియు పాదచారులకు రోడ్ యాక్సిడెంట్లను తాగించాలనే ఉద్దేశంతో ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కార్యక్రమము నిర్వహించినారు. మోటార్ సైకిల్స్ నడిపే ప్రతిఒక్కరు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, మైనర్ డ్రైవింగ్, అతి వేగముగా నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం వలన కలుగు ప్రమాదాలు గురించి వారికి వివరించడం జరిగినది.

క్రమశిక్షణ అధిగమిస్తే చర్యలు తప్పవు

– జనసేన పార్టీ క్రమశిక్షణా కమిటీ చైర్మన్ అజయ్ కుమార్

గొల్లప్రోలు, మేజర్ న్యూస్ : పిఠాపురం నియోజకవర్గంలో జనసేన పార్టీకి కట్టుబడి పని చేస్తున్నటువంటి జనసైనికులైన వీర మహిళ లైనా ఎంత పెద్ద నాయకులైనా పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి పని చేయాలని జనసేన పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ అజయ్ కుమార్ అన్నారు. అలాగే జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పిఠాపురం శాసనసభ్యులు పవన్ కళ్యాణ్ పిఠాపురం ఇన్చార్జిగా నియమించినటువంటి మర్రెడ్డి శ్రీనివాసుపై అనుచిత వ్యాఖ్యలు, ఇన్చార్జి స్థాయిని తగ్గించి మాట్లాడటం సరికాదన్నారు. ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాస్‌తో ప్రతి జనసేనపార్టీ నాయకుడు, జన సైనికులు మర్యాదపూర్వకంగా మాట్లాడాలన్నారు. లేనియెడల పార్టీ క్రమశిక్షణ చర్యలకు గురి కాక తప్పదని జనసేన పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ అజయ్ కుమార్ జనసైనికులను హెచ్చరించారు.

గోవింద నామస్మరణతో మార్మోగిన వెంకన్న ఆలయం

ఆత్రేయపురం,మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమలగా విరాజిల్లుతున్న వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి ఆలయం భక్తుల గోవింద నామ స్మరణతో మార్మోగింది. ఏడు శనివారాల వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలం అనే నానుడితో రాష్ట్రాల నుండి వేలాదిమంది భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించి మొక్కుబడులు తీర్చుకుంటున్నారు. స్వామివారికి సుప్రభాత సేవ, నీరాజనం మంత్రపుష్పం, పుణ్యా వచనం, కళ్యాణం వంటి కార్యక్రమాలను అర్చక బృందం వైభవంగా నిర్వహించారు. కాలినడకన వచ్చే భక్తులకు ప్రత్యేక వసతులు ఏర్పాటు చేశారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడిపింది. శనివారం స్వామివారి ఆదాయం రూ.28 లక్షలు సమకూరింది. ఆలయంలో నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా డిప్యూటీ కమిషనర్ భూపతిరాజు కిషోర్ కుమార్, ఎస్ఐ ఎస్.రాము, సూపర్నెంట్ శ్రీనివాస్, సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఆర్థిక సంక్షోభంలోనూ లబ్ధిదారులకు సంక్షేమం

– ఎమ్మెల్యే కొండబాబు, కమీషనర్ భావన

కాకినాడ, మేజర్ న్యూస్ : రాష్ట్రం ఎంత ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ వస్తుందని అందుకు ఈ వంద రోజుల్లో అమలు చేసిన కార్యక్రమాలే నిదర్శనమని కాకినాడ సిటీ ఎమ్మెల్యే కొండబాబు మరియు కాకినాడ నగర పాలక సంస్థ కమీషనర్ భావన పేర్కొన్నారు. శనివారంస్థానిక 21,22,23, 24,25,26 డివిజన్లకు సంబంధించి జగన్నాధపురం గాటి సెంటర్ నందు 100 రోజులు పాలనపై ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ సంక్షోభంలోనూ సంక్షేమం అందించి, అభివృద్ధికి రెక్కలు తొడిగి, మొదటి 100 రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల చేత అనిపించుకుంటోంది కూటమి ప్రభుత్వం అని, పింఛన్లు ఒకేసారి రూ.1000 పెంచి రూ.4 వేలు ఇవ్వడం ఒకటైతే, మొదటి నెల ఒక్కొక్కరికీ రూ.7000 లు చొప్పున ఒకేరోజు 65.18 లక్షల మందికి ఇంటింటికీ వెళ్లి రూ.4,408 కోట్లు పంపిణీ చేయడం దేశంలోనే ఒక తిరుగులేని సంక్షేమ చరిత్ర అని, పేదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 5 రూపాయలతోనే ఆకలి తీర్చే 175 అన్న క్యాంటీన్లను పునః ప్రారంభించడం జరిగిందని, ప్రభుత్వం ఏర్పడి గడిచిన వంద రోజుల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు నెరవేర్చిన కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళుతున్నామన్నారు. ఇటీవల విజయవాడ నగరం వరదలలో ఆర్థిక నష్టాన్ని ఆపలేకపోయినా ప్రాణ నష్టం లేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 10 రోజుల పాటు బస్సులో ఉండి, నిద్రాహారాలు మాని, ప్రజలను ఓ తండ్రిలా కాపాడారని, రాబోయే దివాళి నాటికి ఇచ్చిన హామీలు మరొక పథకం అయిన ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ పథకాన్ని అమలు చేయనున్నామన్నారు. గత ప్రభుత్వం అన్యాయంగా అర్హులైన వారికి కూడా పెన్షన్ ఇవ్వలేదని, అటువంటి వారిని గుర్తించే వారి అర్హత మేరకు పెన్షన్లు అందించే కార్యక్రమాలు చేపడతామన్నారు. ప్రజలకు నిద్ర లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్యాక్ట్ ను రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రతనుని కలిపించడం జరుగుతుం దని, ప్రజా ప్రయోజనాలు కోరుతూ ప్రభుత్వం అందించే పథకాలు ప్రజలకు తెలియజేసే విధంగా 7 రోజులు పాటు నగరంలో ప్రజా వేదిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నగర ఆధ్యక్షులు మల్లిపూడి వీరు, సుంకర పావని తిరుమల కుమార్, అధికారులు ఎస్ఈ సత్యవాణి, డిప్యూటీ కమీషనర్ మనోహర్, హౌసింగ్ పిడి సత్యనారాయణ, ఎమ్మార్వో జితేంద్ర, వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగ దుర్గారావు, హెల్త్ ఆఫీసర్ పృద్వి చరణ్, టిపిఆర్‌వో శైలజ, డిసిపి హరి దాసు, సెక్రటరీ యేసుబాబు, డివిజన్ ఇంచార్జు పాలిక నాని, మేడిశెట్టి చిన్ని, గెడ్డం పూర్ణ చంద్ర శేఖర్, కోపనాతి నాగ కుమారి, సంఘాని నాగూర్, కొక్కిలిగడ్డ గంగరాజు, పిర్ల లక్ష్మి ప్రసన్న, తెప్పల రామలింగ, పెదపూడి కుమార్, కామాడి దసరద, సంఘాని గంగాధర్, శివ, జగదాంబ, పద్మ తదితరులు పాల్గొన్నారు.××

నియోజకవర్గాన్ని స్వర్ణ రామచంద్రపురంగా తీర్చిదిద్దుతా

– కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

రామచంద్రపురం, మేజర్ న్యూస్ : స్థానిక నాలుగో వార్డులో 30 లక్షల 90 వేల రూపాయల మున్సిపల్ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు శనివారం ఉదయం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శంకుస్థాపన చేశారు. ఎన్డీఏ కూటమి పాలనలో రానున్న ఐదు సంవత్సరాలలో రామచంద్రపురం నియోజకవర్గాన్ని స్వర్ణరామచంద్రపురంగా తీర్చిదిద్దామన్నారు. అదేవిధంగా ముఖ్య మంత్రి నారాచంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, మానవ వనరుల అభివృద్ధి, ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, కంచుమర్తి బాబురావు, మోడ్రన్ విద్యాసంస్థల అధినేత జివి రావు జెనసేన నాయకులు నారపు రెడ్డి బలరాం, బిజెపి నాయకులు కొట్టివాడ హరిబాబు ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

యానాం నుంచి అక్రమంగా డీజిల్ వలవేసి పట్టుకున్న విజిలెన్స్

– 12,000 లీటర్ల డీజిల్, ట్యాంకర్ స్వాధీనం
– సామర్లకోట ఐవోసీ డీలర్ అక్రమ దందా
– కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టిన కోరింగ పోలీస్
– ఆంధ్ర రాష్ట్ర పన్ను ఎగవేత

తాళ్ళరేవు,మేజర్న్యూస్ : యానాం(పుడిచ్చేరి యూటీ) నుంచి అక్రమంగా డీజిల్ రవాణా జరుగుతుందన్న విశ్వసనీయ సమాచారంపై శనివారం రీజనల్ విజిలెన్స్ఎస్.పి. కె.ఎస్.ఎస్.వి.సుబ్బారెడ్డి ఆధ్వర్యములో విజిలెన్స్ అధికారులు,రెవెన్యూ,లీగల్ మెట్రలాజి,రవాణా శాఖ,కమర్షి యల్ ట్యాక్స్ మరియుసివిల్ సప్లయ్స్ అధికారులతో కలిసి సంయుక్తముగా కాకినాడ జిల్లాలోని కరప మండలంలోని ఉప్పలంక గ్రామ సమీపములో ఆయిల్ ట్యాంకర్ వాహనాన్ని నెంబర్ ఎపి 05 టిబి 3989ను నిలుపుదల చేసి తనిఖీ చేయగా, సదరు ఆయిల్ ట్యాంకర్ నందు 12,000 లీటర్ల డీజిల్‌ను యానాం (పుడిచ్చేరి యుటి)లోని సుముక ఫ్యూయెల్స్ (నయారా ఎనర్జీ) నుండి కొనుగోలు చేసినట్లు గుర్తించటమైనది. వాహన డ్రైవర్ నక్కా రామకృష్ణ సదరు డీజిల్ వాహన యజమాని అయ్యిన వెలగల మోహన్ కృష్ణరెడ్డికి చెందినదిగా తెలిపియున్నారు. వాహన డ్రైవరు 6,000 లీటర్లకు బిల్లులు సమర్పించియున్నారు, కానీ సదరు వాహనము నందు 12,000 లీటర్ల డీజిల్ ను గుర్తించటమైనది. సదరు బిల్లుల ప్రకారం సదరు డీజిల్ శ్రీ వేంకటేశ్వర రైస్ మిల్లు, వేట్లపాలెం, సోమర్లకోటగా యున్నది, కానీ వేట్లపాలెంలో సదరు పేరుగల మిల్లు లేదని సివిల్ సప్లయ్స్ అధికారులు తెలిపియున్నారు. ధృవీకరించని ఆయిల్ ట్యాంకర్‌ను వినియోగించుట చేత లీగల్ మెట్రలాజి అధికారులు ఒక్క కేసు నమోదు చేసియున్నారు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వారు సదరు ట్యాంకర్ లారీని తనిఖీ చేసి వాహన డ్రైవరుకు హెవి డ్రైవింగ్ లైసెన్సు లేకపోవుటచేత రూ.5,000లు జరిమానా విధించియున్నారు. సిటివో కాకినాడ వారికి డిజిల్‌కు సంబంధించి చెల్లుబాటు అయ్యే ఇ.వేబిల్లు లేనందున పన్ను ఎగవేతకు సంబందించి అంచనా వేయవలసినదిగా నివేదించటమైనది. పై ఉల్లంఘనలు మరియు డీజిల్ అక్రమ రవాణా చేయుట కారణముగా సుమారు రూ.24,24,509లు విలువ గల 12,000 లీటర్ల డీజిల్ ను మరియు ఆయిల్ ట్యాంకర్ వాహనమును సివిల్ సప్లయ్స్ అధికారులు, కరప వారు సీజ్ చేసి 6-ఏ కేసు నమోదు చేసి సంబందిత వ్యక్తులపై U/s AP పెట్రోల్ ఉత్పత్తి (L & RS) ఆర్డర్ 1980 ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు కొరకు పోలీసు స్టేషన్‌కు సిఫారసు చేయటమైనది. ఈ సందర్భముగా రీజనల్ విజిలెన్స్ ఎస్.పి. కె.ఎస్.ఎస్.వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాజమహేంద్రవరం రీజనల్ విజిలెన్స్&ఎన్ఫోర్స్మెంట్ పరిధిలోని మూడు జిల్లాలలో పెట్రోల్ ఉత్పత్తుల అక్రమనిల్వలు, అక్రమ రవాణాపై నిరంతరం నిఘా కొనసాగుతుందిఅని,ఎవ్వరైనా అక్రమముగా పెట్రోల్ ఉత్పత్తుల కొనడం, అమ్మడంచేస్తే సదరు వ్యక్తుల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ అధికారులు తాతారావు, నాగవెంకటరాజు, విజయ్ కుమార్, సి.ఎస్.డి టి.ప్రసన్న, జీవా, వీరబాబు, శివ మరియు పలీ పాల్గొన్నారు.

ఔను వాళ్లంతా ఇష్టపడ్డారు

కాకినాడ, మేజర్ న్యూస్ ప్రతినిధి: రాష్ట్రంలో కాకినాడ రూరల్ నియోజవర్గంకు ఓ ప్రత్యేకత ఉంది. ఇక్కడ తెలుగుదేశం గ్రూపులుగా విడిపోయింది. తెలుగుదేశంలో ఓ వర్గానికి జనసేన ఎమ్మెల్యే పంతం నానాజీ మద్దతు ఉంది. మిగిలినవారిని దూరం పెడుతున్నారు. ఈ నేపథ్యంలో వీటన్నిటినీ తాత్కాలికంగా పక్కనపెట్టి శనివారం వారంతా ఒక్కటయ్యారు. కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్తిబాబు, రూరల్ తెలుగుదేశం పార్టీ మాజీ జెడ్పిటిసి పేరాబత్తుల రాజశేఖర్, మరో మాజీ జెడ్పిటిసి నులుకుర్తి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ వి.వై.దాస్ ఇలా ఎన్నో వర్గాలున్నాయి. వీరిలో ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటున్నారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టుకుంటున్నారు. అధిష్టానానికి ఫిర్యాదులు చేసుకున్నారు.

రూరల్ ఎమ్మెల్యే నానాజీ ఇటీవల రెండుసార్లు మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్తిబాబు వ్యవహార శైలిపై మండిపడ్డారు. ఆయన కుమారుడు వైసీపీకి పనిచేసారంటూ నేరుగా స్టేట్మెంట్ ఇచ్చారు. ఇలాంటి నేపథ్యంలో శనివారం కాకినాడ రూరల్ కరప మండలం గొర్రిపూడిలో జరిగిన 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో వీరంతా హాజరయ్యారు. వివాదాలకు దూరంగా ఉండే మాజీ ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు కూడా హాజరయ్యారు. ఇలా అందరూ ఒకే వేదిక పంచుకోవడం చూసి టిడిపి, జనసేన నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఇలా కలిసి ఉండాలని సూచించారు.

సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగవంతంగా చేయాలి

అంబాజీపేట, మేజర్ న్యూస్ : మండలంలోని ప్రతీ పోలింగ్ బూత్‌కు సంబంధించి అధిక మొత్తంలో పార్టీ సభ్యత్వాలు నమోదు చేయించాలని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ చీకురుమిల్లి వెంకటేశ్వరరావు అన్నారు. కముజువారిలంకలో బీజేపీ సభ్యత్వ ప్రముఖ్, శక్తి కేంద్ర ప్రముఖులతో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యత్వ నమోదులు వేగవంతంగా చేయించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ గనిశెట్టి వెంకటేశ్వరరావు, మండల ఇన్చార్జి కె.శ్రీనివాస్, సభ్యత్వ ప్రముక్ వర్మ, సుబ్బారావు, కనకరాజు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన మోడరన్ కాలేజీ విద్యార్థులు

రామచంద్రపురం,మేజర్‌న్యూస్ : పట్టణంలోని మోడరన్ జి.ఆర్.సి. జూనియర్ కాలేజీ విద్యార్థులు వివిధ విభాగాల్లో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు మోడరర్ విద్యాసంస్థల అధినేత లయన్ జి.వి. రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే అండర్ -19 విభాగంలో ఎం.అక్షయ్, టి.రాకేష్, టి.లోకేష్ ఎంపికయ్యారని, అలాగే బాస్కెట్‌బాల్ అండర్ -19 విభాగంలో హసేన్, ఎ.అనూష రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. వీరికి ప్రిన్సిపాల్ సి.హెచ్. రాజేష్, వైస్ ప్రిన్సిపాల్ పి.ఎస్.ప్రకాష్, అకడమిక్ అడ్వైజర్ సి.హెచ్. శ్రీనివాస్, కరాటే కోచ్ బి.కె.రత్నం, పి.ఈ.టి. విజయ్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజీ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణపై అసెంబ్లీలో తీర్మానం చేయాలి

- కేంద్ర కార్మిక సంఘాలు
- సొంత ఘనులు కేటాయించి, సెయిల్‌లో విలీనం చేయాలి
- అక్టోబర్ 2,3,4 తేదీలలో జిల్లా కేంద్రంలో నిరసన దీక్షలు

కాకినాడ, మేజర్‌న్యూస్ : విశాఖ ఉక్కు ప్రేవేటికరణకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాలు సిఐటియు జిల్లా కార్యాలయంలో ఐ.ఎఫ్.టి.యు జిల్లా సహాయ కార్యదర్శి గుబ్బల ఆదినారాయణ అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషాబాబ్జి, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పప్పు ఆదినారాయణ, ఐ.ఎఫ్.టి.యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జల్లూరి వెంకటేశ్వర్లు, ఐ.ఎన్.టి.యూ.సి. జిల్లా అధ్యక్షులు తాళ్లూరి రాజు,ఐ.ఎఫ్.టి.యు రాష్ట్రఅధ్యక్షులు ఎం.యేసు మాట్లాడుతూ రాష్ట్రానికి తలమానికంగా ఉన్న ఏకైక ప్రభుత్వరంగ పరిశ్రమ విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరించడానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీవ్రమైన ప్రయత్నాలు చేస్తున్నదన్నారు. ప్రైవేటీకరణ ఆపాలని గత 1315 రోజులుగా విశాఖ నగరంలోనూ, రాష్ట్రంలోనూ పోరాటంసాగిస్తున్నా, ప్రజాభిప్రాయాన్ని పెడచెవిన పెడుతూ మోడీ ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులకే ఫ్యాక్టరీని దారదత్తం చెయ్యడానికి కంకణం కట్టుకొని "పొమ్మనకుండా పొగపెట్టే" పనులు చేస్తున్నదని విమర్శించారు. మూడు బ్లాస్ట్ ఫర్నీసులకు గాను రెంటిని మూతపెట్టి, ఉద్యోగస్థుల్ని వెళ్ళగొట్టేపనిలో విఆర్ఎస్ పేరుతో, డిప్యూటేషన్ పేరుతోనూ వేలాది మందిని బయటికి నెట్టే ప్రక్రియ ప్రారంభించారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ప్రక్కన ఉన్న గంగవరం పోర్టు నుండి కోట్ల టన్నుల కొద్ది నిల్వ ఉన్న కోకింగ్ కోల్‌ని ఫ్యాక్టరీకి చేరకుండా అడ్డుకుంటున్నారని, ప్రైవేటు ఉక్కు ఫ్యాక్టరీలకీ సొంత గనులు కేటాయించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లాభాల బాటలో నడుస్తున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని మాత్రం నేటికి సొంత గనులు కేటాయించలేదన్నారు.

మూడోసారి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రైవేటీకరణ పనుల్ని వేగవంతం చేస్తుంది, దీన్ని అడ్డుకోవాలని రాష్ట్రంలో ఉన్న ట్రేడ్ యూనియన్లు, సంయుక్త కిసాన్ మోర్చా, వివిధ విద్యార్థి యువజన తదితర సంఘాల నాయకులు, మేధావులతో అక్టోబర్ 2వ తేదీ మెయిన్ రోడ్డు హెడ్ పోస్టాఫీసు వద్ద, 3,4 తేదీలలో కాకినాడ కలక్టరేట్ వద్ద నిరశన దీక్షలు చేస్తున్నట్లు తెలిపారు.విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణని తక్షణం నిలుపుదల చెసి,సొంతగనులు కేటాయించాలని. విశాఖ స్టీల్ను సెయిల్‌లో విలీనం చెసి, ఫ్యాక్టరీకి అవసరమైన ముడిసరుకులను కేటాయించాలని, విశాఖ ఉక్కు పరిశ్రమను పూర్తి సామర్థ్యంతో సడపాలని. ఉద్యోగస్థుల విఆర్ఎస్ని ఆపాలని. ఉద్యోగస్థుల్ని డిప్యూటేషన్‌పై పంపే చర్యల్ని నిలుపుదల చెయ్యాలని డిమాండ్ చేశారు.

ప్రైవేటీకరణ నిలుపుదల కోసం రాష్ట్రంలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ చొరవ తీసుకోవాలని. ట్రేడ్ యూనియన్లతో కూడిన అఖిలపక్ష ప్రతినిధి వర్గాన్ని ప్రధానమంత్రి దగ్గరికి రాయబారం తీసుకు వెళ్ళాలని, రాష్ట్ర అసెంబ్లీ విశాఖ స్టీలు ను ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ తీర్మానం చెయ్యాలని కోరారు.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్‌కుమార్, నగర కన్వీనర్ మలకా వెంకటరమణ, కో కన్వీనర్ పలివేల వీరబాబు, వర్కింగ్ కమిటీ సభ్యులు కుంచే చిన్నా, ఐ.ఎన్.టి.యు.సి కాకినాడ నగర రూరల్ కార్యదర్శి కే.వీరబాబు, ఉపాధ్యక్షులు వి.సాయి, ఏఐసీసీటియు నాయకులు నరసరాజు, ఏఐటీయూసీ నగర కార్యదర్శి తోకల అన్నవరం, సెక్యూరిటీ గార్డ్ యూనియన్ సెక్రటరీ జి.రామయ్య, పి.వై.ఎల్.జిల్లా అధ్యక్షుడు గంటా బాలరాజు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంచి ప్రభుత్వం మనందరి ప్రభుత్వం

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజా సంక్షేమమే కోసం పాటుపడుతూ పాలన సాగిస్తున్నారని ఎంపీడీవో నాతి బుజ్జి, తాసిల్దార్ రాజేశ్వరరావు లు అన్నారు. శనివారం మండలంలోని బొబ్బర్లంక, తాడిపూడి గ్రామాలలో ఇంటింటికి 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో టీడీపీ, జెనసేన, బీజేపీ నాయకులు, సచివాలయ సిబ్బంది ఇంటింటికి తిరిగి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కరు అతికించారు. ప్రభుత్వం ఏర్పడిన తరువాత 100 రోజుల కాలంలో అమలు చేస్తున్న పథకాలు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో బొబ్బర్లంక సర్పంచ్ నరాలశెట్టి సుబ్బలక్ష్మి వెంకన్న, పంచాయితీ కార్యదర్శులు వి.హనుమ, యం.కృష్ణ, నాయకులు నరాలశెట్టి వెంకన్న, పేరిచర్ల భీమరాజు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత అగస్తేశ్వరస్వామివారి హుండీ లెక్కింపు

రామచంద్రపురం,మేజర్‌న్యూస్ : స్థానిక శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత అగస్తేశ్వర స్వామి వారి హుండీ లెక్కింపు కార్యక్రమం 23వ వార్డులో జనసేన పార్టీ సత్యవాడ శ్రీహరి పంతులు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఆర్ బాలాజీ రాంప్రసాద్ మరియు ఎండోమెంట్స్ ఆఫీసర్లు పి.కనక లక్ష్మణరావు, ఎం.శ్రీదేవి, జూనియర్ అసిస్టెంట్ టి.సూర్యనారాయణ పర్యవేక్షణలో హుండీ లెక్కింపు భక్తులు మరియు 23వ వార్డు సచివాల సిబ్బంది లెక్కింపు కార్యక్రమం చేయగా స్వామివారి హుండీలో భక్తులు సమర్పించిన నగదు మొత్తం 2,73,095 రూపాయలుగా ధ్రువీకరించి సదరు ఎండోమెంట్స్ రిజిస్టర్లో లెక్కింపు చేసిన సేవా భక్తులు సంతకములు చేయడం జరిగిందని, ఈ సందర్భంగా శివాలయానికి సంబంధించిన పలు సమస్యలను ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ దృష్టికి తీసుకురాగా వారు వెంటనే స్పందించి తగు పరిష్కార మార్గశదిశగా కార్యాచరణ ఉన్నతాధికారులతో మాట్లాడి చేయుటకు అంగీకారం తెలిపారని, ముఖ్యంగా దేవాలయం పైకప్పు నుండి వర్షం నీరు కారకుండా మరియు స్వామివారి రథమునకు భక్తులు ఇచ్చిన విరాళంతో షెడ్డు నిర్మాణానికి స్థల కేటాయింపు వెంటనే జరిగే విధంగా కార్యాచరణకు అంగీకరించడం జరిగిందని సత్యవాడ శ్రీహరి పంతులు తెలిపారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రజలందరి బాధ్యత

రామచంద్రపురం, మేజర్ న్యూస్ : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రజలందరి బాధ్యత అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. శనివారం ఉదయం రామచంద్రపురం వి.ఎస్.ఎం. కాలేజీ నుంచి రాజగోపాల్ సెంటర్ వరకు స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం మీద ప్రజలకు అవగాహన కల్పించేందుకు పాఠశాలలు కళాశాలల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలనే లక్ష్యంతో పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 1 వరకు 15 రోజులపాటు స్వచ్ఛతే సేవా కార్యక్రమాలు దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇళ్లలో ఉన్న వ్యర్థాలను బయట వేయడం వల్ల చెత్త పేరుకుపోయి పరిసరాలు అపరిశుభ్రంగా తయారయ్యి ప్రజలు రోగాల బారిన పడుతున్నారన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో అవగాహన కల్పించడానికి ర్యాలీలు, మానవహారాలు నిర్వహించడం జరిగిందన్నారు.

గత రెండు నెలల నుంచి జిల్లాలో విష జ్వరాలు డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులు ప్రబలి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీటంతటికీ కారణం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోకపోవడం వలన చెత్త పేరుకుపోయి దోమలు ఉత్పత్తి చెందడమేనన్నారు. ప్రజలు బహిరంగ మల విసర్జన బహిరంగ ప్రదేశాలలో ఉమ్మి వేయడం వంటివి చేయకూడదన్నారు. బహిరంగ మలవిసర్జన చేయకుండా కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమం ద్వారా ప్రజలందరికీ ఉచితంగా మరుగుదొడ్లు నిర్మించిందని గుర్తు చేశారు. జిల్లా నియోజకవర్గ ప్రజలందరూ పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించుకుని చెత్తను బయట వేయకుండా ప్రతిరోజు ఉదయం చెత్తను సేకరించే మున్సిపల్ సిబ్బందికి అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మున్సిపల్ అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

హామీలపై మాట్లాడే అర్హత 'వైకాపా'కు లేదు

రంపచోడవరం, మేజర్ న్యూస్ : హామీలు గురించి మాట్లాడే అర్హత వైసిపి నాయకులకు, ఆ పార్టీ ప్రజా ప్రతినిధులకు లేదని టిడిపి రంపచోడవరం మండల అధ్యక్షులు కారం సురేష్ బాబు పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతంలోని రంపచోడవరం మండలంలో వంద రోజులు పాలన గురించి వైసిపి ప్రజాప్రతినిధులు మాట్లాడటం సిగ్గుచేటని, మీ విధ్వంస పాలనలో వృద్ధుల పెన్షన్ మూడువేలు హామీ ఎన్ని సంవత్సరాలు గడిపారో ప్రజలు చూశారన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతిపక్షంలో ఉండగా హామీ ఇచ్చిన నెల నుండి వెయ్యి రూపాయలు అధికారంలోకి రాగానే రూ.4,000 పెన్షన్‌తోపాటు రూ.3,000 కలిపి రూ. 7,000 అందించడం జరిగిందని, వైసీపీ ప్రభుత్వం పంచాయతీలను స్మశాన వాటికాలుగా తయారుచేసి సర్పంచులను కాటి కాపర్లుగా తయారు చేశారని, 13వ ఆర్థిక సంఘం నిధులు, 14 ఆర్థిక సంఘం నిధులు, 15 ఆర్థిక సంఘం నిధులు, మండల పరిషత్ నిధులు, జిల్లా పరిషత్ నిధులు మీ ప్రభుత్వం ద్వారా ఎక్కడ ఖర్చు చేశారో లిఖితపూర్వకంగా ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధులు పంచాయతీ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ క్లినిక్ లకు 100 శాతం కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తే వైసిపి ప్రభుత్వం ఐదు సంవత్సరాలలో శిల ఫలాలకే పరిమితమయ్యారని, నేటికీ పూర్తికాని భవనాలు చాలా ఉన్నాయని వంద రోజుల సంక్షేమ పాలనలో రంపచోడవరం నియోజకవర్గం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి ఆధ్వర్యంలో రెండో స్థానంలో నిలవడం జరిగిందని, రాష్ట్రంలో రంపచోడవరం నియోజకవర్గం 11 మండలాలు ఎక్కువ విస్తీర్ణం కలిగిన ప్రదేశం గత వైసిపి ప్రభుత్వం హేర్బటంగా ప్రవేశపెట్టిన 108, 104 మహా ప్రస్థానం వాహనాలు మూలనపడి ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడడం జరిగిందని గత ప్రభుత్వ వైఫల్యాలు వల్ల ప్రజలు అల్లాడిపోయారని చలించి చూడలేక నా నియోజకవర్గ ప్రజలకు ఏదో ఒకటి చేయాలని ఆలోచనలతో సొంత వాహనం రంపచోడవరం తదితర ప్రాంతాల్లో ప్రాణాలు పోయిన సమయానికి అంబులెన్స్, వెహికల్స్ అందుబాటులో లేక ఇబ్బందులు చూసి చలించి సొంత వాహనం ద్వారా వారి వారి ప్రాంతాలకు ఏర్పాటు చెప్పి ఆదివాసి దినోత్సవం నాడు ప్రారంభించి ఎన్నో కుటుంబాలకు భరోసా ఇవ్వడం జరిగిందన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ, ఎమ్మెల్యేగా మొదటి జీతం గిరిజన గురుకుల పాఠశాలలో కరెంటు పోయినప్పుడు ఇబ్బందులు పడుతున్నారని పాఠశాల పిల్లలకు ఇన్వెర్టర్లు పెట్టడం జరిగిందని, సొంత ఖర్చులతో గుంతలు పూడ్చడంతో పాటు 100 రోజుల్లో ఏన్నో కార్యక్రమలు చేయడం జరిగిందని, వైసీపీ ప్రతినిధులకు విమర్శించే అర్హత లేదని కారం సురేష్ బాబు పేర్కొన్నారు.

ఆర్థిక సంక్షోభంలోనూ సంక్షేమ అందించిన ఘనత కూటమి ప్రభుత్వం - ఎమ్మెల్యే గిడ్డి

అంబాజీపేట, మేజర్ న్యూస్ : ఆర్థిక సంక్షోభంలోనూ సంక్షేమ అందించి, అభివృద్ధికి రెక్కల తొడిగి, మొదటి 100 రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం అనిపించుకుంటుందని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు.మండలంలోని నందంపూడి గ్రామపంచాయతీ కార్యాలయ వద్ద 'ఇది మంచి ప్రభుత్వం' ప్రజా వేదిక కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. గ్రామ ఉపసర్పంచి మంద మురళి అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పాలనపై రాష్ట్ర ప్రజలు సంతృప్తిగా ఉన్నారని కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసే నాటికి రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందని, పాలన పరంగా విశేష నైపుణ్యం కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అనుభవం,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ముందుచూపు, చొరవకు ప్రధాని నరేంద్ర మోడీ సహకారం తోడవడంతో రాష్ట్రం అభివృద్ధి బాట పట్టిందన్నారు.ఆర్థిక సంక్షోభంలోనూ సంక్షేమ అందించి,అభివృద్ధికి రెక్కల తొడిగి, మొదటి 100 రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల చేత అనిపించుకుంటుందన్నారు. ఎన్నికల హామీలో భాగంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనలో మెగా డీఎస్సీ తో 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి శ్రీకారం, ఐదు రూపాయలకే ఆకలి తీర్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా 175 అన్నా క్యాంటీన్ లు పునః ప్రారంభం, గత ప్రభుత్వంలో రూ.3 వేలు ఇచ్చిన సామాజిక పింఛన్లను రూ.4 వేలు చేసి, గడచిన మూడు నెలలకు రూ.3 వేలు ఏరియర్స్ తో కలిపి రూ.7 వేలు చొప్పున ఒకే రోజు 65.18 లక్షల మందికి రూ. 4,408 కోట్లు పంపిణీ, రాష్ట్ర ప్రజలకు నిద్ర లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, ప్రతినెల మొదటి తారీకునే ఉద్యోగులకు జీతాలు, అన్నదాతను ఆదుకునేందుకు రూ. 1674.47 కోట్లు ధాన్యం కొనుగోలు బకాయిలు చెల్లింపు, గ్రామ స్వరాజ్యంలో భాగమైన స్థానిక సంస్థలకు రూ.1,452 కోట్లు విడుదల, విజయవాడ నగరాన్ని చుట్టిముట్టిన వరదల నుండి ప్రజలను కాపాడేందుకు 10 రోజులపాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చూపించిన పాలన అనుభవం ప్రజలకు నమ్మకం కలిగించిందన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు 13,326 గ్రామ సభలు నిర్వహించి ప్రపంచ రికార్డు సృష్టించిందన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు డ్వాక్రా గ్రూపుల ద్వారా 5 నుండి 10 లక్షల రూపాయల వరకు వడ్డీ లేని రుణాలను ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. 50 ఏళ్లు దాటిన ఎస్సీ,ఎస్టీ,బీసీ మహిళలకు పింఛన్లు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఈనెల 27న పి.గన్నవరంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకొని ఉద్యోగ అవకాశాలు పొందాలని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ శివ శంకర్ ప్రసాద్, ఎంపీటీసీ వడ్లమాని కామేశ్వరి, ఎంపీడీవో జి.సరోవర్, డిప్యూటీ తహసిల్దార్ నాగ పద్మలక్ష్మి, ఈఓపిఆర్డి బి.మమత, ఎంఈఓ ఎం. ప్రకాష్, నాయకులు నామన రాంబాబు, దాసరి వీర వెంకట సత్యనారాయణ, వాసంశెట్టి కుమార్, శిరిగినీడి వెంకటేశ్వరరావు, గణపతి వీరరాఘవులు, బొంతు పెదబాబు, దొమ్మేటి సాయికృష్ణ, మైపాల తాతాజీ, కొర్లపాటి గోపి ,నాగాబత్తుల సుబ్బారావు, చిన్నం బాలవిజయారావు, రవణం రాము, మేడిది శ్రీనివాసరావు, అరిగెల సూరిబాబు, కేతా అర్జునరావు, బెండా శ్రీను, రాజు డాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణ ఇ-టెక్నో ఒలంపియాడ్ పాఠశాలలో ప్రథమ చికిత్స అవగాహన కార్యక్రమం

కాకినాడ, మేజర్ న్యూస్ : లయన్స్ క్లబ్ వారి సేవా కార్యక్రమాలలో భాగంగా స్థానిక రామారావుపేట నారాయణ ఇ టెక్నో ఒలంపియాడ్ పాఠశాలలో శనివారం ప్రథమ చికిత్స అవగాహన కార్యక్రమం నిర్వహింపబడింది. ఈ కార్యక్రమానికి స్టేట్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అండ్ ఫస్ట్ ఎయిడ్ ట్రైనర్ చిన్ని సత్యనారాయణ ముఖ్య అతిథులుగా విచ్చేసి క్షతగాత్రులకు అత్యవసర ప్రథమ చికిత్సను ఏ విధంగా అందించాలి, సమయానికి ఏ విధంగా హాస్పటల్ కి తరలించాలి, సిపిఆర్ పద్ధతి, పాముకాటు, కరెంట్ షాక్, నీటిలో మునిగినప్పుడు చేయవలసిన అత్యవసర వైద్యం పట్ల విద్యార్థులలో అవగాహన కల్పించారు. నేడు ఇటువంటి అవగాహన లేకనే ప్రతిరోజు ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి విశేష అతిథులుగా స్థానిక లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మరియు నారాయణ పాఠశాల ప్రిన్సిపల్ షర్మిల, సెక్రటరీ నాగేశ్వరి, ట్రెజరర్ నాగమణి, అడ్మినిస్ట్రేటర్ ప్రసాద్ నాయుడు, జోన్ చైర్‌పర్సన్ నమశ్శివాయ,జిల్లా చైర్‌పర్సన్ నాగిని పాల్గొన్నారు.

కానిస్టేబుల్ భర్తీ కోరుతూ ధర్నా

కాకినాడ, మేజర్ న్యూస్ : పోలీస్ కానిస్టేబుల్ భర్తీ ప్రక్రియ చేపట్టి వెంటనే పూర్తిచేయ్యాలని డిమాండ్ చేస్తూ డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా జరిగింది. తొలుత జిల్లా పరిషత్ సెంటర్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇచ్చిన 6,100 పోలీస్ కానిస్టేబుల్ నోటిఫికేషన్లో 95, 208 మంది పోలీస్ అభ్యర్థులు ప్రాథమిక రాత పరీక్ష వ్రాసి అర్హత సాధించారని, వీరికి దేహదారుఢ్య, మెయిన్స్ రాత పరీక్షలు ఇప్పటివరకు నిర్వహించలేదన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.గంగ సూరిబాబు, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి టి.రాజా సంయుక్తంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని గత రెండు సంవత్సరాలుగా కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేయకుండా కాలయాపన చేస్తున్నారని వాటిని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనాకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈకార్యక్రమానికి డివైఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ పాండవులు దుర్గాప్రసాద్ అధ్యక్షత వహించడం జరిగింది. అలాగే ఈకార్యక్రమంలో క్వాలిఫైఅయిన పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులు కె.పవన్ కళ్యాణ్, ఎల్.జోగరావు, కె.పూర్ణ, ఎన్.అంజి, జయ యాదవ్, ఐ.శ్రీను, కె.భాస్కరరావు, కె.కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీగణపతి యువ బాల భక్త బృందం ఆధ్వర్యంలో భారీ అన్నప్రసాద వితరణ

కాకినాడ, మేజర్ న్యూస్ : శ్రీగణపతి యువ బాల భక్త బృందం ఆధ్వర్యంలో గత 37 సంవత్సరాలుగా గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి ఉత్సవాల ముంగిపును పురస్కరించుకుని భారి ఎత్తున అన్నప్రసాద వితరణ చేస్తున్నట్లు భక్త బృందం ఛైర్మన్ తలాటం హరీష్ తెలిపారు. కాకినాడ టూటౌన్ మునిసబువీధిలో గణపతి యువ బాల భక్త బృందం ఆధ్వర్యం గణపతి నవరాత్రి ఉత్సవాలు ముగింపును పురస్కరించుకుని భారీ ఎత్తున అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. సానా సతీష్ బాబు ఫౌండేషన్ ఫౌండర్ సానా సతీష్ బాబు విరాళంతో ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణను సానా సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ ప్రారంబించారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అన్నప్రసాదం స్వీకరించారు. ఈకార్యక్రమంలో గణపతి యువ బాల భక్త బృందం సభ్యులు డి.గోవిందరావు, తలాటం కళ్యాణచక్రవర్తి, సతీష్, హరీష్ స్పోర్ట్స్ శ్రీను, మణికంఠ, కృష్ణవేణి, చార్లీ, శేఖర్, కరప మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాటిలు, కాకినాడ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మంగా వెంకట శివరామకృష్ణ, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

పేకాట నిర్వాహకులపై కేసు నమోదు

ఎటపాక, మేజర్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండల పరిధిలో కొంతమంది జూదాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం తెలుసుకున్న ఎటపాక సిఐ ఎం.కన్నప్ప రాజు, ఎటపాక ఎస్సై పార్థసారథి శనివారం ఎటపాక పోలీస్ స్టేషన్‌లో కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. అనంతరం పేకాటను నిర్వహిస్తున్న ఐదుగురు వ్యక్తులపై బైండోర్ కేసు నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎటపాక సీఐ కన్నప్పరాజు, ఎటపాక ఎస్సై పార్థసారథి మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా పేకాట, కోడి పందేలు లాంటి జూదాలు నిర్వహించినా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదాల వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయాని, కావున మండల ప్రజలు, యువత జూదాలకు దూరంగా ఉండాలని, ఎవరైనా పేకాట, కోడి పందేలు ఆడినట్లయితే సమాచారం ఇవ్వగలరని వారు తెలిపారు. మండలంలో నకిలీ విలేకరులు ఎక్కువ అయ్యారు అని, వారి అరాచకాలకు హద్దు అదుపు లేకుండా పోయిందని, అలాంటివారు ఎవ్వరైన కనిపిస్తే సమాచారం అందించగలరని వారు ఈ సందర్భంగా తెలిపారు.

2వ రోజు 250 మంది విద్యార్థినీలతో క్రీడా పోటీలు

సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట మండల స్కూల్ గేమ్స్ బాలికల ఆటల పోటీలు రెండవ రోజు 250 మంది విద్యార్థినీలతో క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది..ఈ పోటీలకు మండలంలో ఉన్న ప్రైవేటు మున్సిపాలిటీ,జిల్లా పరిషత్ స్కూల్,నుంచి విద్యార్థినిలు హాజరైనారు. అదేవిధంగా నిన్న వర్షం కారణంగా ఆగిపోయినటువంటి కబాడీ బాయ్స్ మరియు స్పోర్ట్స్ ఈవెంట్స్ కూడా శనివారం ఉదయం పూర్తి చేయబడినది.. ఈ ఆటల పోటీలను స్కూల్ గేమ్స్ సామర్లకోట ఇన్చార్జ్ ఎం. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎంఈఓ 1 , 2 శివరామకృష్ణయ్య. పుల్లయ్య పర్యవేక్షణలో, మండల వ్యాయామ ఉపాధ్యాయులు యార్లగడ్డ బంగార్రాజు,ఇబ్రహీం,వీరబాబు, సునైనా,శ్రీదేవి, జయలక్ష్మి, అరుణ వెంకటలక్ష్మి, గోవిందు, సత్య గౌరీ, రాజు,శ్వేత మరియు ఉపాధ్యాయ ల సహకారం తో రెండో రోజు క్రీడలు నిర్వహించడం జరిగింది.

మండలంలో రెండవ రోజు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్: మండలంలోని రెండో రోజు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమము నిర్వహించారు. మండల స్పెషల్ అధికారి డిప్యూటీ కలెక్టర్ ఈ జాన్ రాజు ఆధ్వర్యంలో బడదనంపల్లి, తంటికొండ, జడ్డంగి(చైతన్య నగర్), చిన్నయ్య పాలెం, చెరువుకొమ్ముపాలెం పంచాయతీ లలో అధికారులు ఇంటి ఇంటికి తిరిగి ప్రజలకు కరపత్రాలు అందజేశారు. ప్రభుత్వ ఏర్పడి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వసంక్షేమ పథకాలు, అభివృద్ధి వివరించారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్లు, సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను ప్రాధాన్యత క్రమంలో లబ్ధిదారులకు వాటి ప్రయోజనాలను అందజేశాం

- ధైర్యంగా నేడు వారి ఇంటి ముందుకే వెళుతున్నాం
- ప్రభుత్వ ఏర్పడిన మొదటి 100 రోజుల్లోనే లబ్ధిదారులకు హామీలను అమలు చేసింది కూటమి ప్రభుత్వం
- రాబోయే దీపావళి నుంచి ఉచిత సిలిండర్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టనున్నాం
- సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు

రాజమహేంద్రవరం,మేజర్న్యూస్ : ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు మేరకు ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే ఒక్కొక్కటిగా ప్రాధాన్యత క్రమంలో అమలు చేస్తూ ప్రజల ముందుకు వస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు పేర్కొన్నారు. శనివారం స్థానిక 45,46,47,48 డివిజన్లకు సంబంధించి క్వారి రోడ్డు శివాలయం టెంపుల్ సమీపంలోఏర్పాటుచేసిన "ఇది మంచి ప్రభుత్వం" అనే కార్యక్రమంలో నగరపాలక సంస్థఅధికారులు, స్థానిక నాయకులు అధికారులతో కలిసి శాసనసభ్యులు ఆదిరెడ్డిపాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రాధాన్యత ఒక్కొక్కటి అమలు ఇందులో భాగంగా ఇప్పటికే పెన్షన్, అన్నా క్యాంటీన్లు, రైతు ధాన్యం బకాయిలు వంటి కార్యక్రమాలను అమలు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో అనేక ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం ఏర్పడిన తొలి 100 రోజుల్లోనే 'ఇది మంచి ప్రభుత్వం!"అనిప్రజలచేత అనిపించు కుంటోందన్నారు.ఇచ్చినహామీలను ప్రాధాన్యత క్రమంలో లబ్ధిదారులకు వాటి ప్రయోజనాలను అందజేస్తూ ధైర్యంగా నేడు వారి ఇంటి ముందుకే వెళుతున్నామని ఆయన అన్నారు. గత ప్రభుత్వం మాదిరి గా కాకుండా పింఛన్లు ఒకేసారి రూ.1000 పెంచి రూ.4 వేలు ఇవ్వడం ఒకటైతే, మొదటి నెల ఒక్కొక్కరికీ రూ.7000లు చొప్పున ఒకేరోజు 65.18 లక్షల మందికి ఇంటింటికీ వెళ్లి రూ.4,408 కోట్లు పంపిణీ చేయడం దేశ చరిత్రలోనే ఒక అధ్యాయమని ఆయన పేర్కొన్నారు. రైతులకు ధాన్యం కొనుగోలులో బకాయి పెట్టి వెళ్లిన గత ప్రభుత్వ బకాయిలను రూ.1674.47 కోట్ల చెల్లించి అన్నదాతను ఆదుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో మెగా డీఎస్సీ ద్వారా 25 వేల ఉద్యోగాలను భర్తీ చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో నిర్వీర్యం చేసిన గ్రామ పంచాయతీలకునిధులనుమంజూరుచేస్తూ పటిష్టపరుస్తున్నా మన్నారు. గత ప్రభుత్వం కుంటి సాకులు చెబుతూ అన్యాయంగా అర్హులైన వారికి కూడా పెన్షన్ ఇవ్వలేదని, అటువంటి వారిని గుర్తించే వారి అర్హతమేరకు పెన్షన్లు అందించే కార్యక్రమాలు చేపడతామన్నారు.

అదేవిధంగా 50 సంవత్సరాలు నిండిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల్లోని మహిళలకువారి అర్హత మేరకు పెన్షన్ అందించడం జరుగుతుందన్నారు. పేదల కోసం రాష్ట్రవ్యాప్తంగాకేవలం5 రూపాయల తోనే ఆకలి తీర్చే175అన్న క్యాంటీన్లను పునః ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడి గడిచిన వంద రోజుల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు నెరవేర్చిన కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళుతున్నామన్నారు.నేడుకేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు సుపరిపాలన అందించాలని దిశగా పనిచేస్తున్నాయన్నారు. గత ప్రభుత్వం ఒకవైపు ఆర్థిక సహాయం అందిస్తూ మరోవైపు దానికి రెండింతలు టాక్స్ల రూపంలో వసూలు చేసే వారిని పేర్కొన్నారు. దీనివలన ప్రజల ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడేది అని తెలిపారు. ప్రభుత్వం చెత్త మీద పన్నునుతీసివేసింది అన్నారు. భవన నిర్మాణ కార్మికులందరికీ మేలు జరగాలని ఉచిత ఇసుకవిధానం ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. రాబోయే దివాళి నాటికి ఇచ్చిన హామీలు మరొక పథకం అయిన ఉచిత గ్యాస్సిలిండర్ల పంపిణీ పథకాన్ని అమలు చేయనున్నామన్నారు. ప్రజా ప్రయోజనాలు కోరుతూ ప్రభుత్వం అందించే పథకాలు ప్రజలకు తెలియజేసే విధంగా ఆరు రోజులు పాటు నగరంలో కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ప్రజల ఆకాంక్షలకు, అవసరాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఆదిశగా సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్కళ్యాణ్ పనిచేస్తున్నారని శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ పి.ఎం.సత్యవేణి, ఎస్.ఈ జి సాంబశివరావు నగరపాలక సంస్థ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఆదిత్య కళాశాలలో అంతర్జాతీయ శాంతి దినోత్సవ వేడుకలు

కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం మరియు కాకినాడ ఐడిఏ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ శాంతి దినోత్సవ వేడుకలు నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు తెలిపారు.ఆదిత్య డిగ్రి కళాశాలలో ఘనంగా ప్రపంచ శాంతి దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ దంత వైద్యులు డా అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ ఐక్య రాజ్య సమితి దేశాలన్నీ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 21 వ తేదీన ప్రపంచ శాంతి దినోత్సవ వేడుకలు జరుపుకుంటాయని, అంతర్జాతీయంగా కాల్పుల విరమణ, అహింస, శాంతి, సోదరభావాల సాధన కోసం ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నదని అన్నారు.ఎటువంటి అల్లర్లు, ఘర్షణ్లు లేకుండా శాంతియుత జీవనానికే ప్రజానీకం మొగ్గుచుపుతుందని, అన్నారు. ఆడపిల్లలపై ఆ సంఘటన కార్యక్రమాలు జరగకూడదని, శాంతియుత సమాజం నెలకొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు మాట్లాడుతూ ఏ దేశమైనా అభివృద్ధి పథంలో నడవాలంటే శాంతియుత వాతావరణం నెలకొనాలని అన్నారు. శాంతి ఉన్న ప్రపంచంలో జీవితం మెరుగ్గా ఉంటుందని, శాంతియుత ప్రదేశంగా మార్చడానికి మనం ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా ప్రయత్నించాలని అన్నారు. శాంతి పరిరక్షకులుగా ఉన్న వారి వైపు చూడాల్సిన బాధ్యత ఉందని అన్నారు. అనంతరం పావురాలు,తెల్ల బెలూన్లు ఎగురవేశారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు.ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఇంచార్జ్ మూర్తి,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టి.తేజేశ్వరరావు, గౌరీ ప్రియ మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

పీజీ కోటాలో సీట్లు కుదించేందుకు జి.వో. నం. 85 రద్దు చేయాలి

కూనవరం, మేజర్ న్యూస్ : పీజీ కోటాలో సీట్లు కుదించేందుకు ప్రభుత్వం విడుదల చేసిన జీ.వో. నం. 85 ను వెంటనే రద్దు చేయాలని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యులు తెలిపారు. శనివారం నాడు వారు మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేసిన ఈ 85 జీవో మూలంగా ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ వైద్యశాలల్లో పని చేస్తున్న వారికి పీజీ కోటాలో సీట్లు తగ్గి నష్టం జరిగే ప్రమాదం ఉందని తెలిపారు. ఏజెన్సీలో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న వైద్యులకు గతంలో ఎలా పీజీ కోటాలో సీట్లు కేటాయించారో అలానే యధావిదిగా కొనసాగించాలని కోరారు. ఈ విషయమై ఈ నెల 17 నుండి పీహెచ్ సీ వైద్యులు ఆందోళన చేస్తున్నారని వారితో పాటు డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ పరిధిలోని సీహెచ్ సీలలో పని చేస్తున్న వైద్యులు కూడా మద్దతు తెలుపు తున్నట్లు తెలిపారు. తక్షణమే ప్రభుత్వం ఈ జీవో నం. 85 ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసారు. జిల్లాలోని సీ హెచ్ సీలలో పని చేస్తున్న వైద్యులు శనివారం నాడు జిల్లా యూని యన్ ద్వారా విజయవాడ తాడేపల్లిలోని డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ జాయింట్ సెక్రటరీ డా. రమేష్ కిశోర్ కు వినతి పత్రం అందజేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమ ంలో డా.వివేక్ నాయక్, డా.ఇబ్రహీం, డా.అనూష తదితరులు పాల్గొన్నారు.

మానవత్వాన్ని చాటిచెప్పే గురజాడ రచనలు విద్యార్థులు చదవాలి

- డాక్టర్ బి.ఈ.వి.ఎల్ నాయుడు

కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో ప్రజాకవి గురజాడ 162వ జయంతి వేడుకలను నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. అడుగుజాడ గురజాడది అది భావికి బాట అంటారు శ్రీశ్రీ. మతములన్నీ మాసిపోవును జ్ఞానమొక్కటి నిలచి వెలుగును అని చాటి చెప్పిన నవయుగ వైతాళికుడు గురజాడ వెంకట అప్పారావు 162వ జయంతి వేడుకలు ఆదిత్య డిగ్రీ కళాశాలలో జరిగాయి. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు గురజాడ చిత్రపటానికి పూలమాలలు వేసి మాట్లాడుతూ గురజాడ అనగానే ఒక సంఘసంస్కర్త, ఒక మానవతావాది,ఒక దేశభక్తి నాయకుడు గుర్తుకొస్తారని గురజాడ అనేక రచనలు చేసినా " సొంత లాభం కొంత మానుకో పొరుగువారికి తోడుపడవోయ్ దేశమంటే మట్టికాదోయ్ దేశం అంటే మనుషులోయి" అనే మాటలు గురజాడను సాహితీ లోకంలో చిరకాలం నిలబెడతాయని అన్నారు. విద్యార్థులు గురజాడ రచనలు చదవాలని, ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన తెలుగు విభాగాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలుగు శాఖ డీన్ టీ తేజేశ్వరరావు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

కత్తితో దాడి చేసిన కేసులో నిందితుడు అరెస్ట్

పెదపూడి, మేజర్ న్యూస్ : పెదపూడి మండలంలోని కైకవోలులో గురువారం ఇద్దరు వ్యక్తుల మద్య జరిగిన ఘర్షణలో కత్తితో దాడి చేసిన నిందుతుడిని అరెస్ట్ చేసినట్లు పెదపూడి ఎస్ ఐ కె. రామా రావు తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గురు వారం కైకవోలులో కక్కు అప్పారావు అనే వ్యక్తిను అదే గ్రామా నికి చెందిన వజ్రపు దుర్గాప్రసాద్ కత్తితో దాడి చేసినట్లు తెలిపారు. భాదితుడి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, నిందితుడిని 24 గంటల్లో అరెస్టు చేసి కోర్ట్లో హాజరు పర్చగా అక్టోబర్ 4 వరకు న్యాయమూర్తి రిమాండ్ విదించినట్లు ఎస్సై కెరామారావు తెలిపారు. అదే విధంగా నిందితుడి పై రౌడీషీట్ తెరుస్తున్నట్లు ఎస్ ఐ తెలి పారు. మండలంలో ఎవరైనా అల్లర్లకు పాల్పడితే వారిపై కేసులు నమోదు చేసి, రౌడీషీట్లు ఓపెన్ చేయడం జరుగుతుందని ఎస్ ఐ హెచ్చరించారు. ఈ కేసులో సహకరించిన హెడ్ కానిస్టేబుల్ బి.శ్రీనివాస్ రెడ్డి, కానిస్టేబుళ్లు అశోక్ కుమార్ ,గంగాధర్, నాని బాబులను కాకినాడ డిఎస్పి రఘువీర్ విష్ణు అభినందించారు.

అభివృద్ధిలో కొత్తపేటకి పెద్దపీట

- అవరోధాలను అవకాశాలుగా మార్చుకుని అభివృద్ధి చేస్తాం -ఎమ్మెల్యే బండారు

కొత్తపేట, మేజర్ న్యూస్ : అభివృద్ధిలో కొత్తపేటకి పెద్దపీట వేస్తానని శాసనసభ్యులు బండారు సత్యానందరావు అన్నారు.కూటమి ప్రభుత్వం వందరోజులు పూర్తయిన సందర్భంగా స్థానిక పంచాయితీ వద్ద ఏర్పాటు చేసిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే సత్యానందరావు,రెడ్డి అనంతకుమారి,జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ పాల్గొన్నారు.కూటమి ప్రభుత్వం వందరోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ ను నాయకులు,అధికారులతో కలసి కట్ చేశారు.ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ సంక్షేమం,అభివృద్ధే తెలుగుదేశం,జనసేన,భాజపా కూటమి ప్రభుత్వం లక్ష్యమని కొనియాడారు.అవరోధాలను అవకాశాలుగా మార్చుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వంద రోజుల పాలన దిగ్విజయంగా జరిగిందని అన్నారు.ఆర్థిక కష్టాలను అధిగమించి ఒకటవ తారీఖునే పెన్షన్,ఉద్యోగులను జీతాలు ఇచ్చేలా కూటమి ప్రభుత్వం కృషి చేసిందని తెలిపారు.వంద రోజుల్లోనే ప్రజల మనసులు గెలుచుకున్న కూటమి ప్రభుత్వం వచ్చే అయిదేళ్లలో రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమం పోటాపోటీగా చేస్తామని సత్యానందరావు అన్నారు.ముందుగా పంచాయితీ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించారు.అలాగే పంచాయితీ పారిశుధ్య కార్మికులను దుశ్శాసాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బూసి జయలక్ష్మి భాస్కరరావు,మండల అధ్యక్షుడు కంఠంశెట్టి శ్రీనివాస్,ఉప సర్పంచ్ విళ్ల మారుతీ,బీజేపీ నాయకులు పాలూరి సత్యానందం,ముత్యాల బాబ్జి, ధరణాల రామకృష్ణ, కంఠంశెట్టి చంటి,వాసంశెట్టి సత్యనారాయణ,పల్లి శాంతి,సిద్ధంశెట్టి సత్యనారాయణ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లి గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

పెరవలి, మేజర్ న్యూస్ : నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం కొత్తపల్లి అగ్రహారం గ్రామంలో సెప్టెంబర్ 21వ తేదీ శనివారం మొదటి 100 రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంలో అవ్వాతాతలకు పింఛన్ రూ.4000, దివ్యాంగులకు రూ.6000 లో మరియు లక్షల మందికి మంచం మీద ఉన్న వికలాంగులకు రూ 15,000 లు పేదవారి ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్. నిరుద్యోగ యువత భవిష్యత్తుపై వెలుగు సంతకం మెగా డీఎస్సీ. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతో ప్రజల ఆస్తుల భద్రతకు భరోసా కూటమి ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలను గడపగడపకు ప్రజలకు వివరిస్తూ కార్యక్రమం నిర్వహిస్తున్న గ్రామ సర్పంచ్ బండారు వెంకటరమణ సాయిబాబా, నిడదవోలు నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షులు అబ్బిశెట్టి సత్తిరాజు, నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు బర్రె దొరస్వామి బూత్ ఇంచార్జ్ కేతారాంపండు కూటమి నాయకులు బండారు బాబి కేత పల్లయ్య గ్రామ పంచాయతీ సెక్రెటరీ నాగిని మరియు సచివాలయ సిబ్బంది ఆరోగ్య కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గత 5 సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది

- ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప

సామర్లకోట, మేజర్ న్యూస్ : 2014రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మంచి ప్రభుత్వం కార్యక్రమం పేరుతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు. సామర్లకోట 3 వ వార్డులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ శ్రీ విద్య అధ్యక్షతన నిర్వహించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ గత 5 స%శీ%వత్సరాల కాలంలో రాష్ట్రం లో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని అన్నారు.2014 నుండి 2019 వరకూ పెద్దాపురం నియోజకవర్గం తన హయాంలో ఎంతో అభివృద్ధి చెందిందని అయితే 2019 అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం తాము చేసిన అభివృద్ధి పనులను సైతం మూలన.పడేలా చేసిందని విమర్శించారు. తిరిగి 2024 లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు..అలాగే మా మంచి ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవచ్చని అన్నారు.అలాగే ఏమైనా సమస్యలు తన దృష్టికి తీసుకురావాలని రాజప్ప పేర్కొన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల బాబు,నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ విత్తనాల వెంకట రమణ,కమిషనర్ శ్రీ విద్య,తాసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి.తదితరులు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అడబాల కుమార స్వామి,బడుగు శ్రీకాంత్,కౌన్సిలర్లు బలుసు వాసు,గొర్లె జయలక్ష్మి,పిల్లాడి సత్యవతి,పితాని కృష్ణ, నాయకులు దాట్ల శ్రీను,అందుగుల జార్జి చక్రవర్తి,పైన్ని శ్రీను,జనసేన నాయకులు సరోజ వాసు,పిట్టా జానకి రామారావు, మంచెం సాయి,దాసరి సుబ్బారావు.. రెవిన్యూ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంఎంఎస్ లీడర్గా పప్పుల బాలమ్మ

రాజవొమ్మంగి,మేజర్న్యూస్ : మండల మహిళా సమైక్య అధ్యక్షులు(లీడర్)గా పప్పులబాలమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాజవోమ్మంగివెలుగు సమావేశపు హాలు నందు జరిగిన ఎంఎంఎస్ నూతన కమిటీ ఎన్నికలో సెక్రటరీగా సాగిన దేవి,కోశాధికారిగా కోసూరి లక్ష్మి,ఉపాధ్యక్షులుగా పప్పుల పైడమ్మ, సహాయకార్యదర్శిగా వెళ్లెం మంగ ఎన్నికయ్యారు.ఈకార్యక్రమంలో ఏపీఎం ఆది నారాయణ సీసీలు, ముగ్గురు వివో లీడర్స్ హాజరయ్యారు.

పెదపూడి సిహెచ్ఎన్సి సూపరింటెండెంట్ మృతి

పెదపూడి,మేజర్న్యూస్ : పెదపూడి ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ రమణమూర్తి శనివారం ఆకస్మికంగా మృతి చెందారు. పెదపూడిలో దంత వైద్యునిగా పని చేస్తున్న ఆయన ఇంచార్జ్ సూపరిం టెండెంట్గా కొనసాగుతున్నారు. శనివారం ఉదయం అయనకు గుండెపోటు రావడంతో కాకినాడలో ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్చాగా చికిత్స పొందుతూ మృతి చెందారు. దీంతో పెదపూడి ప్రభుత్వాసుపత్రి లో విషాదఛాయలు అలుముకున్నాయి. డాక్టర్ రమణమూర్తి ఆకస్మిక మృతి పట్ల అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు.

అభివృద్ధిలో కొత్తపేటకి పెద్దపీట

- అవరోధాలను అవకాశాలుగా మార్చుకుని అభివృద్ధి చేస్తాం - ఎమ్మెల్యే బండారు

కొత్తపేట, మేజర్ న్యూస్ : అభివృద్ధిలో కొత్తపేటకి పెద్దపీట వేస్తానని శాసనసభ్యులు బండారు సత్యానందరావు అన్నారు.కూటమి ప్రభుత్వం వందరోజులు పూర్తయిన సందర్భంగా స్థానిక పంచాయితీ వద్ద ఏర్పాటు చేసిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే సత్యానందరావు,రెడ్డి అనంతకుమారి,జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ పాల్గొన్నారు.కూటమి ప్రభుత్వం వందరోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ను నాయకులు,అధికారులతో కలసి కట్ చేశారు.ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ సంక్షేమం,అభివృద్ధే తెలుగుదేశం,జనసేన,భాజపా కూటమి ప్రభుత్వం లక్ష్యమని కొనియాడారు.అవరోధాలను అవకాశాలుగా మార్చుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వంద రోజుల పాలన దిగ్విజయంగా జరిగిందని అన్నారు.ఆర్థిక కష్టాలను అధిగమించి ఒకటవ తారీఖునే పెన్షన్,ఉద్యోగులను జీతాలు ఇచ్చేలా కూటమి ప్రభుత్వం కృషి చేసిందని తెలిపారు.వంద రోజుల్లోనే ప్రజల మనసులు గెలుచుకున్న కూటమి ప్రభుత్వం వచ్చే అయిదేళ్లలో రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమం పోటాపోటీగా చేస్తామని సత్యానందరావు అన్నారు.ముందుగా పంచాయితీ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించారు.అలాగే పంచాయితీ పారిశుధ్య కార్మికులను దుశ్శాసాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బూసి జయలక్ష్మి భాస్కరరావు,మండల అధ్యక్షుడు కంఠంశెట్టి శ్రీనివాస్,ఉప సర్పంచ్ విళ్ల మారుతీ,బీజేపీ నాయకులు పాలూరి సత్యానందం,ముత్యాల బాబ్జి,ధరణాల రామకృష్ణ,కంఠంశెట్టి చంటి,వాసంశెట్టి సత్యనారాయణ,పల్లి శాంతి,సిద్ధంశెట్టి సత్యనారాయణ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల అవినీతి ఆరోపణలపై సామాజిక తనిఖీ

పి.గన్నవరం, మేజర్ న్యూస్ : పి.గన్నవరం మండలంలోని లంకల గన్నవరం గ్రామంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్గా పనిచేస్తున్న సరేళ్ళ సుబ్బరాజు అనే వ్యక్తి పై అవినీతి ఆరోపణలు చేస్తూ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు చేసిన ఫిర్యాదుల మేరకు ఉపాధి హామీ ఏపీడి మల్లికార్జునరావు శనివారం లంకల గన్నవరం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సామాజిక తనిఖీ ప్రజావేదికను నిర్వహించారు. ఈ మేరకు ఆయనపై ఫిర్యాదు చేసిన గ్రామస్తుల నుండి లిఖితపూర్వమైన ఫిర్యాదులను, ఆధారాలను మల్లికార్జున రావు సేకరించారు. అదేవిధంగా గ్రామంలో గ్రావెల్ రోడ్డు వేయకపోయినా వేసినట్లు సుబ్బరాజు లెక్కలు చూపారని, గ్రామంలోని నడిగాడి వద్ద ఉన్న సచివాలయం భవనం వద్ద కొబ్బరి మొక్కలు నాటే పనుల విషయంలో కూడా ఆయన అవకతవకలకు పాల్పడ్డారని స్థానికుల నుండి వచ్చిన ఆరోపణలు ఫిర్యాదులు పై తాను విచారణ చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా ఉపాధి హామీ కూలీల మస్తర్ల విషయంలో కూడా ఫీల్డ్ అసిస్టెంట్ సుబ్బరాజు అవకతవకలకు పడినట్లు ఫిర్యాదులు అందాయని తెలిపారు.

జాతీయ రహదారి నిర్మాణంలో కోల్పోతున్న నివాస గృహాలను పరిశీలించిన సబ్ కలెక్టర్ కల్పశ్రీ

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మండలంలోని దూసరపాము గ్రామంలో జాతీయ రహదారి నిర్మాణంలో కోల్పోతున్న ఆరు నివాస గృహాలను రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ శనివారం రాత్రి పరిశీలించారు. అప్పటి సబ్ కలెక్టర్ కట్టా సింహాచలం బాధితులకు సొమ్ము రెట్టింపు వచ్చేలా కృషి చేస్తానని చెప్పారని బాధితులు సబ్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. స్థానిక తహసిల్దార్ కరక సత్యనారాయణ, డిప్యూటీ తాహసిల్దార్ అల్లు సత్యనారాయణ ఉన్నారు.

నృత్యం శారీరక మరియు మానసిక శ్రేయస్సు ను ప్రోత్సాహిస్తుంది - డా. అడ్డాల



కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక నాగమల్లి తోట వద్ద ఉన్న శ్రీసత్య దంత వైద్యశాలలో కాకినాడ ఐడిఎ సభ్యుల ఆధ్వర్యాన జాతీయ నృత్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ నాట్య గురువు కళ్యాణి తేజేశ్వరరావును ఘనంగా సత్కరించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ మన భారతీయ సంప్రదాయ లో శాస్త్రీయ నృత్యం చాలా ముఖ్య భూమిక పోషిస్తున్నదని, తల్లిదండ్రులందరూ తమ పిల్లలకు బాల్యం నుంచే శాస్త్రీయ సంగీతం మరియు నృత్యం నేర్పించటం వలన వారు మానసికంగా శారీరకంగా బలంగా తయారవుతారని అన్నారు. రాష్ట్ర ఐడిఎ కన్వీనర్ డా. అడ్డాల మాట్లాడుతూ నృత్యం సరిహద్దులు, సంస్కృతులు మరియు భాషలకు అతీతం అని, ఇది భావోద్వేగాలు మరియు సంప్రదాయాల వ్యక్తీకరణకు రూపం అని, ఇది అన్ని వర్గాల ప్రజలను కలిపే వారధిగా పనిచేస్తుందని అన్నారు. మన కట్టుబాట్లు మన సంస్కృతులను పిల్లలకు చిన్నతనం నుంచే నేర్పించినట్లయితే వారు భవిష్యత్తుకి బంగారు బాట వేసిన వాళ్ళమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఐడిఎ అధ్యక్షుడు డా. నాగేంద్ర, డా. పద్మావతి, డా. చైతన్య భవాని తదితరులు పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యం కూడా శారీరక ఆరోగ్యం వలే చాలా ముఖ్యం

-మానసిక ఆరోగ్యం గురించి ప్రతి ఒక్కరికి అవగాహన తప్పనిసరి
-మానసిక ఆరోగ్యం కోసం "సెల్ఫిష్"ను అనుసరించాలి
-డాక్టర్ శ్రీ రాజేశ్వరి సలాది

పెరవలి, మేజర్ న్యూస్ : మానసిక ఆరోగ్యం కూడా శారీరక ఆరోగ్యం వలె చాలా ముఖ్యమని దీని గురించి మనలో ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా అవగాహన ఉండాలని డాక్టర్ శ్రీ రాజేశ్వరి సలాది అన్నారు. సెప్టెంబర్ 21వ తేదీ శనివారం మానసిక ఆరోగ్యం అనే అంశంపై మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ శారీరక ఆరోగ్యం మరియు మానసిక ఆరోగ్యం అన్నవి దగ్గర సంబందం కలిగి ఉన్నటువంటివి.అలాగే ఒత్తిడి టెన్షన్ అనేది గుండె మరియు రక్తనాడుల వ్యవస్థ సంబంధిత వ్యాధులకు నిస్సందేహంగా దారితీస్తుందని ఋజువు చేయబడింది అన్నారు. మానసిక వైకల్యాలు మనుషుల ప్రవర్తనలను, అంటే వివేకవంతంగా,విచక్షణతో ఆహారాన్ని తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, సరిపోయేంతగా నిద్రపోవడం,ఆరోగ్యకరమైన, క్షేమకరమైన లైంగిక అలవాట్లను అనుసరిస్తూ ఉండడం, మత్తుపానీయాలు మరియు పొగాకు వాడకం, వైద్య చికిత్సా నియమాలను జాగ్రత్తగా పాటిస్తూ ఉండడం వంటి వాటిపై చెడుప్రభావాన్ని చూపిస్తూ శారీరక అనారోగ్యాన్ని పెంచుతూ, హాని కలిగిస్తాయి అన్నారు.మానసిక అనారోగ్యం సాంఘికపరమైన సమస్యలకు కూడా దారితీస్తుంది, అంటే నిరుద్యోగం, విచ్ఛిన్నమయ్యే కుటుంబాలు, పేదరికం, మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు తత్సంబంధిత నేరాలు వంటి వాటికి దారి తీస్తాయి అన్నారు. బలహీనమైన మానసికారోగ్యం వ్యాధినిరోధక శక్తిని పనిచేయనివ్వకుండా క్షీణింపచేయడంలో చెప్పుకోదగ్గ పాత్ర వహిస్తుంది.వైద్యపరంగా ఒత్తిడి, మాంద్యంతో పాటుగా అనారోగ్యంగా ఉండే రోగులు, ఇది లేకుండా మామూలుగా ఉండే వారికంటే చాలా తీవ్రమైన ఫరిణామాలను ఎదుర్కొంటూ ఉంటారు అన్నారు.దీర్ఘకాలిక వ్యాధులు అనగా మధుమేహం, కేన్సర్, హృద్రోగం వంటివి ఒత్తిడిని, మాంద్యాన్ని మరింత ప్రమాదకరంగా పెంచుతాయి అన్నారు.ప్రతి ఒక్కరూ తమ మానసిక ఆరోగ్యం కోసం పాజిటివ్ ఆలోచనలు మదినిండా నింపుకోవాలని తద్వారా తమ మానసిక స్థితిని మెరుగుపరుచుకోవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ మానసిక ఆరోగ్యం కోసం ఒక అడుగు ముందుకు వేసి "సెల్ఫిష్ "గా ఆలోచించి అనుసరించాలన్నారు. సెల్ఫిష్ అనే పదంలోనే మొత్తం మానసిక ఆరోగ్యనికి అర్థం దాగి ఉందని ఎస్ స్లీప్ అనగా నిద్ర ఈ ఎక్సర్సైజ్ అంటే తగినంత వ్యాయామం ఎల్ లాఫ్ అంటే నవ్వు ఎఫ్ ఫుడ్ అనగా ఆహారము ఐ ఇన్వెస్ట్ ఇన్ లెర్నింగ్ అనగా నేర్చుకోవడానికి తపన పడటం ఎస్ సన్ లైట్ అనగా సూర్యరశ్మిలో మసలడం హెచ్ సీక్ హెల్ప్ అనగా కుటుంబ సభ్యుల నుండి కానీ వృత్తినిపుణుల నుండి గాని సలహాలు సూచనలు తీసుకోవడం లోనే మానసిక ఆరోగ్య రహస్యం ఇమిడి ఉంది అని ఆమె అన్నారు.మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంపై ముఖ్యమైన చిట్కాలు ఆమె తెలియజేశారు. మానసిక సమస్యలు ఉన్నపుడు మనసులో దాచుకోవడం కంటే స్నేహితులు, కుటుంబ సభ్యులు లేదా నమ్మకమైన వ్యక్తులతో మాట్లాడటం ఎంతో ఉపశమనం కలిగిస్తుంది అన్నారు. మీ సమస్యల గురించి మాట్లాడండి, మౌనంగా ఉండకండి.నిద్ర పట్టించడం నిద్ర మంచిగా ఉండటం ఎంతో ముఖ్యం. ప్రతిరోజూ కనీసం 7-8 గంటలు నిద్రపోతే ఒత్తిడిని తగ్గించుకోవచ్చు అన్నారు.నిద్ర పట్టించడం చాలా ముఖ్యమైనది. ఆరోగ్యకరమైన ఆహారం మానసిక ఆరోగ్యానికి మేలు చేస్తుంది. పండ్లు, కూరగాయలు, ప్రోటీన్లు తినడం వల్ల మనస్సుకు శక్తి వస్తుంది. ఆహార నియంత్రణ ద్వారా మానసిక ఆరోగ్యం మెరుగవుతుంది.ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేయడం ద్వారా ఒత్తిడిని తగ్గించవచ్చు అన్నారు. ధ్యానం మరియు యోగా మానసిక ప్రశాంతతకు బాగా సహాయపడతాయి. శారీరక, మానసిక ఆరోగ్యానికి సహకరిస్తుంది అన్నారు.ప్రతిరోజూ కొన్ని ప్రశాంతమైన నిమిషాలు గడపండి ప్రతిరోజు 10-15 నిమిషాలు మీకు సంతోషం ఇచ్చే పని చేయండి. ఇది మీ మానసిక ఆరోగ్యంలో మెరుగుదల తీసుకురావచ్చు. సంతోషం కలిగించే పనుల కోసం రోజూ కొంత సమయం కేటాయించండి అన్నారు.ఒకసారి పరిస్థితి అధికంగా ఉంటే, కౌన్సిలర్ లేదా మానసిక వైద్యుడి సహాయం తీసుకోవడం తగినది. ఆరోగ్యం కోసం ప్రొఫెషనల్ సహాయం తీసుకోవడం తప్పనిసరి అన్నారు. ప్రతిరోజూ పాజిటివ్ ఆలోచనలు కలిగి ఉండడం ద్వారా మానసిక శాంతిని పొందవచ్చు. పాజిటివ్ ఆలోచనలు మీ మానసిక స్థితిని మెరుగుపరుస్తాయి అన్నారు.

ఏకాగ్రతతో విద్యను అభ్యసించాలి

- మత్తు పదార్థాల బారిన పడొద్దు..
- ఎస్సై సురేంద్ర

కొత్తపేట, మేజర్ న్యూస్ : సైబర్ నేరాలపై విద్యార్థులు అవగహన కలిగి ఉండాలని కొత్తపేట ఎస్సై జి.సురేంద్ర అన్నారు.స్థానిక శతాబ్ది డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ కట్టా నాగమోహన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఈసందర్భంగా విద్యార్థులు ఏకాగ్రతతో విద్యను అభ్యసించాలని, అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు.టెక్నాలజీ అభివృద్ధితో పాటు ఆడపిల్లలపై అఘాయిత్యాలు కూడా పెరుగుతున్నాయన్నారు. అమ్మాయిలు అవసరమైన మేరకు మాత్రమే సోషల్ మీడియా ఉపయోగించాలని,అపరిచిత వ్యక్తుల ట్రాప్‌లో పడొద్దని సూచించారు.గంజాయి, ఇతర మత్తు పదార్థాలు బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈవిటీజింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలపై అవగాహన కల్పించారు.ఈవిటీజింగులు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ద్విచక్ర వాహ నాలపై రాకపోకలు సాగిస్తున్నప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు.ఈకార్యక్రమంలో ఏ.ఎస్సై ఎ.వెంకటేశ్వ రరావు,పోలీసు సిబ్బంది,సీనియర్ అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

మంత్రి దుర్గేష్ సమక్షంలో జనసేన పార్టీలో చేరిన

ఉప సర్పంచ్ విజ్ఞపురెడ్డి రమేష్, వార్డు మెంబర్

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు మరియు పెద్దాపురం నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి తుమ్మల రామస్వామి (బాబు) ఆధ్వర్యంలో పెద్దాపురం మండలం, దివిలి గ్రామానికి చెందిన గ్రామ ఉప సర్పంచ్ విజ్ఞపురెడ్డి రమేష్, వార్డు సభ్యులు రెడ్డి నాగబాబులు శనివారం పెద్దాపురం పట్టణంలో గల జనసేన పార్టీ కార్యాల యంలో పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కందుల దుర్గేష్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నరాలశెట్టి బాబ్జీరావు, పెద్దాపురం పట్టణ జనసేన అధ్యక్షులు పొలమరశెట్టి సత్తిబాబు, మాజీ సర్పంచ్ కొండ్రు పార్థుడు, అంబటి రాంబాబు, పలువురు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అరికరేవుల గ్రామంలో వేడుకగా మన మంచి ప్రభుత్వం

- ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

కొవ్వూరు, మేజర్ న్యూస్ : ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వందరోజుల పాలనపై ప్రజల అభిప్రాయ సేకరణ లోభాగంగా శనివారం కొవ్వూరు నియోజకవర్గం ఆరిక రేవుల గ్రామంలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యమని, అధిక ధరలు పెంచి ప్రజలపై అధిక పన్నులు విధించి సామాన్యులు బతకడమే కష్టంగా ఉండేదన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని వంద రోజులు పాలనపై ప్రజాభిప్రయ సేకరణ చేపట్టామని అన్నారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఆనందంగా ఉన్నారని చెప్పడంతో ప్రభుత్వపై బాధ్యత ఇంకా పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మట్ట శ్రీనివాస్, అల్లు అమరావతి, చావా శ్రీనివాస్, గుత్తా వెంకటరమణ, జనసేన కొవ్వూరు మండల అధ్యక్షులు సుంకర సత్తిబాబు రంబాల శివ, మండల స్పెషల్ ఆఫీసర్ సుభాషిని, ఎంపీడీవో కే. సుశీల ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కిట్స్ మహిళల ఫార్మసీ కళాశాలలో దృష్టి కంటి ఆసుపత్రి ఉచిత కంటి పరీక్షలు

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండల పరిధిలో ఉన్న దివిలి గ్రామం లో గల కిట్స్ మహిళల ఫార్మసీ కళాశాలలో శనివారం కాకినాడ దృష్టి కంటి ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దృష్టి ఐ హాస్పిటల్ %డ% రెటినా కేర్, కాకినాడ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎన్. మాధురి మాట్లాడుతూ కంటి జబ్బులను ముందుగానే గుర్తించేందుకు నేత్ర శిబిరాలు సహాయపడతాయి అని,ఆధునిక పద్ధతులను ఉపయోగించి కంటిశుక్లం శస్త్రచికిత్సలను నిర్వహిస్తారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో 289 మంది విద్యార్థులు కు మరియు సిబ్బంది కి కంటి పరీక్షలు మరియు ప్రాథమిక పరీక్షలు నిర్వహించారు. ఈ రకమైన వైద్య శిబిరం ప్రజలకు మరియు యువ తరానికి ఎంతో ఉపయోగపడుతుంది, కంటిని చాలా పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని కళాశాల చైర్మన్ బేతినీడి శ్రీనివాసరావు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గుడిపాటి మధు, పెదకాపు మరియు కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు. అనంతరం దృష్టి ఐ హాస్పిటల్ & రెటినా కేర్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎన్. మాధురి ని .ప్రిన్సిపాల్ మరియు అధ్యా పకులు సత్కరించారు.

శృంగార వల్లభ స్వామి వారిని దర్శించుకున్న భక్తులు

- వేదపండితుల ఆధ్వర్యంలో స్వామివార్కి ప్రత్యేక అలంకరణ

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్యనిర్యాణాధికారి వడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.1,15,710/-, అన్నదాన విరాళాల ద్వారా రూ.1,06,992/-లు, కేశఖండన ద్వారా రూ.6,604/-, తులాభారం ద్వారా రూ.550/- లడ్డూ ప్రసాదాల ద్వారా రూ.22,095/- మొత్తం రూ.2,51,987/-లు స్వామి వారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు. స్వామివారిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది. అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వేదపండి తులు పెద్దింటి నారాయణాచార్యులు, పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి గోపాలాచార్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, మోహనరావు, సత్యనారాయణ, ఇతర స్వచ్ఛంద సేవకులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పర్యాటక శాఖ మంత్రి దుర్గేష్‌ను కలిసిన రాజా సూరిబాబు రాజు

పెద్దాపురం, మేజర్ న్యూస్ : జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి (బాబు) కార్యాలయానికి శనివారం పెద్దాపురం విచ్చేసిన సినిమాటోగ్రాఫీ & పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ను కలిసి అభినందనలు తెలిపిన పెద్దాపురం మున్సిపల్ మాజీ చైర్మన్ & తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి రాజాసూరిబాబురాజు . ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తాటిపర్తిలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

- పాల్గొన్న టిడిపి నాయకులు

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండలం తాటిపర్తిలో శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్పల ఆదేశాల మేరకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొమ్మిరెడ్డి బుజ్జి మాట్లాడుతూ ఎన్‌డిఏ కూటమి పార్టీ అధికారంలోకి వచ్చి వంద రోజులు అయిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల హామీలలో భాగంగా టీచర్ పోస్టుల భర్తీలు, ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు, రూ.4వేలు పెన్షన్, వికలాంగులకు రూ.6వేలు పెన్షన్, అన్నా క్యాంటిన్‌లు నిర్వహణలో భాగంగా ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఘనత సిఎం చంద్రబాబుకే దక్కిందని బుజ్జి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గోపు చంద్రశేఖర్, తెలుగుదేశం గ్రామ కమిటి అధ్యక్షులు గుమ్ములూరి శ్రీనివాసరావు, జనసేన గ్రామ కమిటి అధ్యక్షులు కొమ్మిరెడ్డి నాగసుబ్రహ్మణ్యం, ద్వారంపూడి చల్లాబాబు, పంచాయతీ సెక్రటరీ బంగార్రాజు, వీఆర్వో సతీష్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసులో ముగ్గురు అరెస్టు

- ఇరువురి కోసం గాలింపు - త్రీటౌన్ సీఐ సత్యనారాయణ వెల్లడి

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ నగరం బాలాజీ చెరువు సెంటర్లో ఈనెల 15వ తేదీన జరిగిన హత్య కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసామని వీటిలో భాగస్వామ్యం ఉన్న మరో ఇద్దరి కోసం గాలిస్తున్నట్లు కాకినాడ త్రీ టౌన్ సిఐ కెవిఎస్ సత్యనారాయణ తెలిపారు. ఆయన త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం హత్య కేసుకు సంబంధించి వివరాలను వెల్లడించారు.

ఈ సందర్భంగా సిఐ సత్యనారాయణ మాట్లాడుతూ అయినవిల్లి మండలం వీరవల్లిపాలెం గ్రామానికి చెందిన మృతుడు ముద్రగడ ఈశ్వర దుర్గాప్రసాద్ సామర్లకోట మండలం జి.మేడపాడు గ్రామానికి చెందిన కత్తుల దుర్గ అనే ఆమెతో నాలుగేళ్ల నుండి వివాహేతర సంబంధం జరుపుతున్నాడని, సుమారు 45 రోజుల క్రితం కాకినాడ అర్బన్ ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా ఉన్న ఇంట్లోకి అద్దెకు దిగినట్లు చెప్పారు. కత్తుల దుర్గతోపాటు తనకు తెలిసిన కొంతమంది మహిళలను తీసుకువచ్చి వ్యభిచారం చేయించేదని, ఈ మధ్యకాలంలో మృతుడు దుర్గాప్రసాద్ అవసరాలకు సరిపడా డబ్బులు ఇవ్వడం లేదని గొడవ పడేవారన్నారు. అంతేగాక వ్యభిచారం చేస్తున్న విషయాన్ని దుర్గ భర్తకు చెప్తానని దుర్గ ప్రసాద్ బెదిరించేవాడని సత్యనారాయణ తెలిపారు. ఈ విషయంపై ఈనెల 14వ తేదీన మధ్యాహ్నం సమయంలో మృతుడు దుర్గాప్రసాద్, కత్తుల దుర్గకు మధ్య గొడవ జరిగిందని, ఈ విషయాన్ని వరుసకు తమ్ముడయ్యే సామర్లకోట బ్రౌన్‌పేటకు చెందిన కాకర నాగేశ్వరరావుకు ఫోన్ ద్వారా తెలిపిందన్నారు. నాగేశ్వరరావు అతను స్నేహితుడు పార్ల రాంబాబులు కలిసి మృతుడు ఈశ్వర్ దుర్గాప్రసాద్, దుర్గ ఉంటున్న ఇంటికి వచ్చి అతని చంపాలనే ఉద్దేశంతో అప్పటికే ఆ ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్న మరో ఆడ, మగ వ్యక్తులు సహాయంతో ఈశ్వర్ దుర్గాప్రసాద్ కాళ్లు చేతులను కట్టేసి ఈ ఐదుగురు ముద్దాయిలు సీలింగ్ ఫ్యాన్ హెడ్, కర్టెన్ రాడ్డు, సైకిల్ పెడల్ రాడ్, ఫ్యాన్ రాడ్లతో మృతుడు ఈశ్వర దుర్గాప్రసాద్ మొహం, కాళ్లు, చేతుల మీద కొట్టడంతో ఆయన చనిపోయాడన్నారు. అతని మృతదేహాన్ని ఇంటి వెనుక బాత్రూం వద్ద పడేసి అక్కడి నుంచి వారు పరార్ అయ్యారని చెప్పారు.ఈ కేసుపై పోలీసు మూడు బృందాలుగా ఏర్పడి శుక్రవారం కాకినాడ మెక్లారిన్ స్కూల్ దగ్గర స్కూల్ బిల్డింగ్‌లో ముద్దాయిలైన కత్తుల దుర్గ, కాకర నాగేశ్వరరావు, పార్ల రాంబాబులను అరెస్టు చేశామని చెప్పారు. మరో ఇద్దరు నిందితుల గురించి బృందంగా గాలిస్తున్నామన్నారు. ఈ అరెస్ట్ విషయంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై ఎం.సాగర్ బాబు, వన్ టౌన్ ఎస్సై పి.వి.సి. స్వామి నాయుడు, ఇతర పోలీసు సిబ్బందిని కాకినాడ డిఎస్పి రఘువీర్ విష్ణు అభినందించారని తెలిపారు. ముద్దాయిలను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా కోర్టు రిమాండ్ విధించినట్లు సిఐ పేర్కొన్నారు.

సమర్థవంతమైన నాయకత్వంతో రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు తీస్తుంది...

- సాటిలైట్ సిటీ గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న గోరంట్ల...
- పిడింగొయ్యి గ్రామంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, అధికారులు, స్థానిక యువత , గ్రామస్తులు

రాజమహేంద్రవరం రూరల్, మేజర్ న్యూస్ : శనివారం ఉదయం సాటిలైట్ సిటీ సి.బ్లాక్ కళ్యాణ మండపం నందు ఏర్పాటుచేసిన "ఇది మంచి ప్రభుత్వం" అనే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి హాజరయ్యారు. ఆ సందర్భంగా శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య శాస్త్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి జరిగిన వంద రోజుల్లో ఏం జరిగిందో జరుగుతుందో ప్రజలు కూడా తెలుసుకోవలసిన అవసరం ఉందన్నారు. గత ప్రభుత్వం చేసిన నిర్వకం వల్ల అన్ని వ్యవస్థలు అస్తవ్యస్తం అయిపోయాయన్నారు. అపార అనుభవం ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో వాటన్నిటిని గాడిలో పెడుతూ, కూటమి ప్రభుత్వం అటు సంక్షేమాన్ని, ఇటు అభివృద్ధిని గాడిలో పెడుతొందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే చేసిన మొట్టమొదటి పని పెంచి ఇస్తానన్న పెన్షన్ 3000 రూపాయల నుండి 4000 రూపాయలకి పెంచి ఏ నెల నుంచి అయితే ఇస్తాము అని అన్నామో ఆ మూడు నెలలుకి చెందిన మూడు వేలు కలిపి మొత్తం 7000 రూపాయలు అందించారఎన్నారై. గత ప్రభుత్వం మీ ఆస్తిపై హక్కులను హరిస్తూ ల్యాండ్ టైటిలింగ్ చట్టం తీసుకువచ్చిందని, తద్వారా ఆస్తి హక్కు పత్రాలను ప్రభుత్వ తన స్వాధీనంలో ఉంచుకుందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మీ ఆస్తి హక్కులకు భంగం కలగకుండా యధావిధిగా కొనసాగించేలా ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని పూర్తిగా రద్దు చేసిందని అన్నారు. నిరుద్యోగ యువతకు అండగా ఉండేందుకు మెగా డీఎస్సీ ద్వారా 16 వేల పైచిలుకు ఉపాధ్యాయ ఉద్యోగ పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేసినట్లు ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలియచేశారు. పేదవాడికి ఐదు రూపాయలకే మంచి భోజనం అందించేందుకు అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసిందని, ఇది మంచి ప్రభుత్వాన్ని మనందరి ప్రభుత్వమని అన్నారు. ఈ సాటిలైట్ సిటీ గ్రామం తన దత్తత గ్రామం అని, ఈ గ్రామానికి అన్ని వసతులు కల్పించి సుందర వనంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఇప్పటికే అనేక పనులకు ఎస్టిమేట్ చేయడం జరిగిందని త్వరలో పనులు మొదలు పెడతామని తెలిపారు. అంతకు ముందు స్వచ్ఛత హి సేవా కార్యక్రమం లో భాగంగా పిడింగొయ్యి లోని. ఎస్ వి జి మార్కెట్ నుండి వి ఎల్ పురం వరకూ నిర్వహించిన స్వచ్ఛత హి సేవా ర్యాలీలో పాల్గొన్నారు. ప్రధానమంత్రి , రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన పిలుపు మేరకు స్వచ్ఛత హి సేవా కార్యక్రమం లో భాగంగా గ్రామాలలో, మన పరిసరాల్లో పరిశుభ్రత పాటించడం , పరిరక్షణ చర్యలు తీసుకోవడం పై ప్రజల్లో అవగాహన చైతన్యం కలిగించే విధంగా ర్యాలీలు నిర్వహించడం జరుగుతోందని తెలిపారు.. మన పరిసరాల్లో, మనం నివసించే ప్రాంతంలో పరిశుభ్రత పాటించడం మనందరి సామాజిక బాధ్యత అని శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తె.దే.పా అధ్యక్షులు మత్సేటి ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు మార్ని వాసుదేవ్, మండల ప్రత్యేక అధికారి కే ఎస్ జ్యోతి, ఎం.పీ.డీ.వో డి.శ్రీనివాసరావు, స్థానిక ప్రజాప్రతినిధులు వాసిరెడ్డి బాబి, దారా అన్నవరం, ఎమ్మెస్సార్ శ్రీను, బండారి సత్తిబాబు, నిచ్చనికోళ్ళ సత్తిబాబు, పెంకె కోటేశ్వరరావు, సరోజినీ దేవి, గెద్దాడ కృష్ణ, చౌడాడ లాజర్, బెంజిమెన్, పంచాయతీ కార్యదర్శి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నల్సా వారి విక్టిమ్ కంపెన్సేషన్ స్కీమ్ మరియు వివిధ చట్టాలపై అవగాహన

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : గౌరవ నల్సా వారి ఆదేశానుసారం శనివారం తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ పారా లీగల్ వాలంటీర్లకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమంలో భాగంగా రెండ వ రోజు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. ప్రకాష్ బాబు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా లో పారా లీగల్ వాలంటీర్లుగా నియమితులైన వారికి "నల్సా - అసంఘటిత కార్మికులకు న్యాయ సేవల పథకం, 2015", నల్సా వారి విక్టిమ్ కంపెన్సేషన్ స్కీమ్ మరియు వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. పారా లీగల్ వాలంటీర్లు జాతీయ స్థాయి లో ఉత్తమ వాలంటీర్లు గా అవార్డ్ సాధించాలి అని అన్నారు. ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి ఎమ్. అనురాధ కుటుంబ తగదాలకి సంబంధిత చట్టలు గురించి వివరించారు, 1 వ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జ్ ఎస్.కె.జానీ భాష ఆస్తి బదిలీ చట్టం, భారతీయ ఒ

గురజాడ గీతం యువతకు దిశానిర్దేశం

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : మహాకవి గురజాడ అప్పారావు 162వ జయంతి సందర్భంగా ఆయన 1910లో రచించిన దేశభక్తి గీతాన్ని విద్యార్థులు సామూహికంగా ఆలపించారు. జవహర్‌లాల్ నెహ్రూ ఉన్నత పాఠశాలలో గురజాడ అప్పారావు జయంతి ప్రజానాట్యమండలి, పిసిసి క్లబ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కొండా శ్రీదేవి, గురజాడ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ప్రజానాట్యమండలి కార్యదర్శి రొంగల వీర్రాజు, డి.కృష్ణ, ఎం.రాంబాబు, ఎస్.బంగార్రాజు, గురజాడ రచించిన దేశభక్తి గీతం ఆలపించగా, విద్యార్థులు కలసి పాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్.నూకరాజు, వి.రమణ, జి.వి.వి.సత్యనారాయణ, టి.త్రిమూ ర్తులు, జి.నాగమణి, బి.సుబ్రహ్మణ్యం, టి.రేవతి, విద్యార్థులు పాల్గొన్నారు.

కానూరు హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

పెరవలి, మేజర్ న్యూస్ : పెరవలి మండలం కానూరు సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహము నందు వసతి గృహ విద్యార్థులకు ప్రభుత్వము ఏటా అందిస్తున్న సాంఘిసంక్షేమ శాఖ ద్వారా అందిస్తున్న దుప్పట్లు స్థానిక సర్పంచ్ మరియు సాంఘిసంక్షేమ శాఖ విజిలెన్సు మోనిటెరింగ్ సభ్యులు అయిన భావన.మధు చేతుల మీదుగా సెప్టెంబర్ 21వ తేదీ శనివారంవసతిగృహ విద్యార్థులందరికీ దుప్పట్లు పంపిణీ జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక హాస్టల్ వార్డెన్ యు.వినోదరావు సిబ్బంది పాల్గొన్నారు.

వంద రోజుల్లోనే ప్రజల మన్ననలు పొందిన ప్రజా ప్రభుత్వం

- ప్రజల అవసరాలు తీర్చి సూపర్ సిక్స్ పథకాలను తొందర్లోనే అమలు చేయడం కుటమి ప్రభుత్వ లక్ష్యం
- గండేపల్లి మండలం మురారిలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ
- స్వచ్ఛత ఈ సేవ పక్ష ఉత్సవాల్లో భాగంగా మొక్కలు నాటిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

గండేపల్లి, మేజర్ న్యూస్ : ప్రభుత్వం ఏర్పడ్డ వంద రోజుల్లోనే ప్రజల మన్ననలు పొందిన ప్రభుత్వం తెలుగుదేశం, జనసేన, భాజపా కూటమి ప్రభుత్వం అని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ అన్నారు. గండేపల్లి మండలం మురారి గ్రామంలో జరిగిన ఇది మంచి ప్రభుత్వం గ్రామసభ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ అతిగా పాల్గొన్నారు. స్వచ్ఛత హీ సేవ పక్షోత్సవాల్లో భాగంగా మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు ఎక్కడా అని వైసిపి నాయకులు ప్రశ్నిస్తున్నారని ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ ఒకేసారి వెయ్యి పెంచి నాలుగు వేలు చేయడమే కాకుండా హామీ ఇచ్చిన మేరకు మూడు వేలతో కలసి ఏడు వేల రూపాయలను మొదటి నెల ఒకటవ తారీఖునే ఇచ్చామని తెలిపారు.అంతే కాకుండా ఒకటవ తేదీ సెలవు వస్తుందని లబ్దిదారులు ఇబ్బంది పడకూడదు అనే ఆలోచనతో ముందు నెల ముప్పైయవ తారీఖునే పెన్షన్ అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు.ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం అయిన తరువాత ఇచ్చిన మాట ప్రకారం మొదటి సంతకం మెగా డీఎస్సీ పై పెట్టి 16 వేల టీచర్ పోస్టులకు భర్తీ చేస్తున్నారని వివరించారు. చంద్రబాబు నాయుడు,పవన్ కల్యాణ్ నాయకత్వంలో ఎమ్మెల్యే లు అంతా ప్రజల కోసం అలుపెరుగని సేవ చేయడానికి సిద్దంగా వున్నామని తెలిపారు . దీపావళికి ఉచిత సిలిండర్ పథకాన్ని అమలు చేస్తామని తొందరలోనే స్త్రీలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించేందుకు నూతన బస్సులు కొనుగోలు చేస్తున్నామని సంక్రాంతికి తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి అందించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తామని నెహ్రూ అన్నారు.

ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్య దొర, పోతుల మోహనరావు, జడ్పిటిసి పరిమి మంగతాయారు బాబు, కోర్పు సాయి తేజ, కందుల చిట్టిబాబు, జాస్తి వసంత్, సుంకవిల్లి రాజు, అడబాల భాస్కరరావు, మారిశెట్టి భద్రం, చదరం చంటిబాబు, గండేపల్లి ఎమ్మార్వో, ఎండిఓ, ఎస్సై, దారా ఏసురత్నం, ఉపాధి సిబ్బంది, ఇంజనీర్లు, అన్ని శాఖల అధికారులు టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలతో అన్ని వర్గాలకు మేలు

- ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి

రంపచోడవరం, మేజర్ న్యూస్ : ప్రభుత్వ పథకాలతో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి అన్నారు. గంగవరం మండలం జగ్గంపాలెం గ్రామంలో శనివారం "ప్రజా వేదిక" కార్యక్రమంలో ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇది మంచి ప్రభుత్వం అనే నినాదంతో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా గంగవరం మండలం జగ్గంపాలెం, జీఎం పాలెం గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లో ఇంటింటికి తిరిగి గడిచిన 100 రోజుల్లో ప్రభుత్వం చేపట్టిన పనులు వివరించారు. ముఖ్యంగా నిరుద్యోగులకు మెగా డీఎస్సీ ప్రకటన, పింఛన్ల పెంపు, ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలు,అన్నా క్యాంటీన్లు ద్వారా పేదలు రూ.5 లకే భోజన పథకం పునః ప్రారంభం, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు ఇలా ఎన్నో పనులు కూటమి ప్రభుత్వం అమలు చేసిందని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం నియోజకవర్గం పార్టీ సమన్వయకర్త చెల్లుబోయిన శ్రీనివాస్‌రావు, అధికారులు, గంగవరం, రంపచోడవరం మండలం ఎన్డీయే కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ముక్కామల పరిధిలోని 6 అంగన్వాడీ సెంటర్ల సంయుక్తంగా పౌష్టికాహార మాసోత్సవాలు

పెరవలి, మేజర్ న్యూస్ : ముక్కామల గ్రామంలో గల 4 అంగన్వాడి సెంటర్లు ముత్యాలవారిపాలెంలోని 1 అంగన్వాడి సెంటర్ ఉమ్మడివారిపాలెంలో 1 అంగన్వాడి సెంటర్ మొత్తం 6 అంగన్వాడి సెంటర్లు సంయుక్తంగా సెప్టెంబర్ 21వ తేదీ శనివారం ముక్కామల గ్రామంలోని ద్వాక్రా భవనంలోపౌష్టికాహారమాసోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిడిపిఓ శ్రీలక్ష్మి ఈ సమావేశంలో పాల్గొన్న బాలింతలను ఉద్దేశించి మాట్లాడుతూ పౌష్టికాహారం ప్రాముఖ్యతను వివరించారు అదేవిధంగా అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలు ముర్రిపాల విశిష్టతను తెలియజేశారు అదేవిధంగా తల్లిపాలతో పాటు అంగన్వాడి సెంటర్లులో ఇచ్చే బాలామృతం విశిష్టతను తెలియజేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మి మాట్లాడుతూ బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తోపాటు తీసుకోవలసిన సమతుల్య ఆహారం గురించి వివరించారు. అంగన్వాడి సెంటర్లు అందించే సేవలు గురించి సభకు వచ్చిన వారికి విపులంగా వివరించారు. అంగన్వాడి టీచర్లు ఆయాలను ఉద్దేశించి మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లలో పిల్లల సంఖ్య తగ్గిపోతుందని పిల్లల సంఖ్య తగ్గిపోతే అంగన్వాడి సెంటర్లు మూతపడే ప్రమాదం ఉందని కావున అంగన్వాడీలు అంగన్వాడి సెంటర్లో పనిచేసే ఆయాలు పిల్లలను జాగ్రత్తగా చూసుకుంటూ తల్లితండ్రుల మన్ననలను పొందాలని తద్వారా పిల్లల సంఖ్యను పెంచడంతోపాటు తమ ఉపాధిని కూడా కాపాడుకోవాలని ఎదో చెప్పారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కేతా త్రిమూర్తులు కూటమి నాయకులు నల్ల సురేంద్ర, వేంద్ర వెంకట రామమూర్తి, రేలంగి రాజేష్, చిట్టిడి త్రిమూర్తులు ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మినీ గోకులం పథకం రైతులకు వరం

- డాక్టర్ చరణ్ ఫణీంద్ర

పెరవలి,మేజర్న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల నూతనంగా ప్రవేశపెట్టిన మినీ గోకులం పథకం పాడి రైతులకు వరం లాంటిదని పెరవలి పశువైద్య అధికారి డాక్టర్ వానపల్లి చరణ్ ఫణీంద్ర అన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ మరియు ఎన్ఆర్జీఎస్ సంయుక్తంగా పాడి రైతులకు గ్రామీణ ప్రాంతాల్లో పశువుల షెడ్లు నిర్మాణానికి గాను ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పథకం మినీ గోకులం అన్నారు. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని పసుపెంపకం దారులకు లబ్ధి చేకూరేలాగా రెండు పశువుల షెడ్డు విలువ రూ 1,15,000 లు అని నాలుగు పశువుల షెడ్డుకు లక్ష రూ 1,85,000లు ఆరు పశువుల షెడ్డుకు రూ 2,30,000లు మంజూరయ్యే విధంగా ఈ పథకం రూపకల్పన చేశారని పెరవలి వెటర్నరీ డాక్టర్ వానపల్లి చరణ్ ఫణీంద్ర మేజర్ న్యూస్‌కు తెలియజేశారు. సెప్టెంబర్ 21వ తేదీ శనివారం పెరవలిలోని పశు వైద్యశాలలో ఆయన మాట్లాడుతూ ఈ పథకంలో లబ్ధిదారులు 10 శాతం వాటా చెల్లిస్తే చాలని 90% సబ్సిడీ రూపంలో ఎన్ఆర్జీఎస్ ద్వారా లబ్ధి చేకూరుతుందని డాక్టర్ చరణ్ అన్నారు. ఈ పథకానికి అర్హులు నన్ను గుర్తించడానికి ఖచ్చితంగా పశువులు కలిగిన పాడి రైతులు మాత్రమే అర్హులని ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు ఉండాలని తెల్ల రేషన్ కార్డు ఉండాలని సొంత భూమి ఉండాలని నియమాలు నియమ నిబంధనలు ఉన్నాయని ఆయన అన్నారు. పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేసే ఈ పథకం లో పెరవలి మండలానికి సంబంధించి 50 యూనిట్లు వచ్చాయని ఈ యూనిట్లను ఎస్సీలకు 6 ఎస్టీలకు 4 మిగిలినవి బీసీలు మరియు జనరల్ కేటగిరిలో మంజూరు చేస్తారని ఆయన అన్నారు. ఈ పథకానికి అర్హత కలిగి ఉన్న రైతులు తమ దరఖాస్తు గ్రామసభల్లో ప్రవేశపెట్టి అక్కడ ఆమోదం పొందిన తర్వాత వెటర్నరీ డిపార్ట్మెంట్ వారికి ఇవ్వాలని తదుపరి ఈ అప్లికేషన్లన్నీ మండల పరిషత్తు తీర్మానం కొరకు ఎంపీడీవో కార్యాలయానికి వెళ్తాయని ఆయన అన్నారు. మండల పరిషత్తు లో తీర్మానం తర్వాత ఎన్ఆర్జీఎస్ సహకారంతో పని ప్రారంభించబడతాయని అప్పుడు లబ్ధిదారుడు మినీ గోకులాలు నిర్మాణానికి అయ్యే వ్యయంలో 10% చెల్లించవలసి ఉంటుందని ఆయన అన్నారు. తదుపరి ప్రక్రియ అంతా నిబంధన ప్రకారం జరుగుతుందని ఆయన అన్నారు. నిజమైన పశుపెంపకం దారులు ప్రతి ఒక్కరు ఈ పథకానికి అర్హులే అని డాక్టర్ చరణ్ అన్నారు.

విజయవంతంగా కూనవరం మండలస్థాయి అండర్ 14 ,17 పాఠశాల స్థాయి విద్యార్థుల క్రీడలు

కూనవరం, మేజర్ న్యూస్ : అండర్ 14 అండర్ 17 ఎస్జీఎఫ్ఐ మండల స్థాయి విద్యార్థిని విద్యార్థుల క్రీడా పోటీలు కూనవరం మండలం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్రిగూడెం నందు నిర్వహించబడినవి. ఈ కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ మర్రిగూడెం ప్రధానోపాధ్యాయులు సోడే వెంకట్రావు మరియు పాఠశాల చైర్మన్ జగిని విజయ్ లు జెండా వందనం కార్యక్రమం అనంతరం రిబ్బన్ కటింగ్ చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి వెంకట్రావు గారు మాట్లాడుతూ క్రీడలు అనేవి విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని ఇచ్చి తద్వారా ఆరోగ్యంగా ఉండుటకు శ్రద్ధగా చదవటానికి క్రీడాలు ఎంతో దోహదం చేస్తున్న చేస్తాయి కావున ప్రతి విద్యార్థి కూడా క్రీడలలో పాల్గొనడానికి ప్రోత్సహించాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్రిగూడెం కూనవరం ఆశ్రమ బాలికల పాఠశాల, కస్తూరిబా ఏపీ టీ డబ్ల్యూ ఆర్ ఎస్ విద్యార్థిని విద్యార్థులు వివిధ క్రీడలలో పాల్గొన్నారు. కబడ్డీ వాలీబాల్ కోకో సెటిల్ అథ్లెటిక్స్ అయినా జావలిన్ త్రో ,డిస్కస్ త్రో షార్ట్ పుట్ మొదలగు క్రీడలు నిర్వహించారు. వివిధ క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులను డివిజన్ స్థాయి రంపచోడవరంలో ఆడుటకు సెలెక్ట్ చేసి పంపనున్నారు. అనంతరం డివిజన్ స్థాయిలో గెలుపొందిన వారిని జిల్లాస్థాయిలో క్రీడలకు పంపనన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉన్నత పాఠశాల పీఈటి ,పిడిలు అయిన సున్నం వెంకటేష్ ,వాళ్ల వరలక్ష్మి, సవరం ప్రసాద్, చిచ్చుడి రాధాకృష్ణ, కొమరం చంద్రశేఖర్, సోడే విజయ, పాయం శాంత కుమారిలు, ఉపాధ్యాయులు సరియం అనిల్ కుమార్, ముర్ల సోమరాజు, ఎస్ ఎస్ చక్రవర్తి, జనార్ధన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు హెల్త్ డిపార్ట్మెంట్ వారు పాల్గొన్నారు.

యధావిధిగా సెప్టెంబరు 23 సోమవారం "పీజీఆర్ఎస్ 'మీ కోసం"

- జిల్లా కలెక్టర్ ప్రశాంతి

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : ప్రతి సోమవారం నిర్వహించే ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక పీజీఆర్ఎస్ సెప్టెంబరు 23 వ తేదీన చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి శనివారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలియ చేశారు. సెప్టెంబరు 23 సోమవారం పి జి ఆర్ ఎస్ - మీ కోసం ద్వారా ప్రజల నుంచి అర్జీలను జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో, రెవెన్యు డివిజనల్ , మునిసిపల్, మండల స్థాయిలో "మీ కోసం" కార్యక్రమం యధావిధిగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని, మీ మీ అర్జీలని క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండే డివిజనల్ , మునిసిపల్, మండల స్థాయి అధికారులకి అందచేయాలని కోరారు. అర్జి దారులు వ్యయ ప్రయాసలకోర్చి జిల్లా కలెక్టరేట్ వద్ద కు రావద్దని కలెక్టరు ప్రశాంతి తెలియ చేశారు. రెవిన్యూ డివిజనల్ అధికారులకి, మునిసిపల్ కమిషనర్లకు, తహసిల్దార్, ఎంపిడివో ఇతర మండల స్థాయి అధికారులకి అందచేయాలని తెలియచేశారు.

ప్రజల కోసం పనిచేస్తున్న ప్రభుత్వం

- ప్రజలు మెచ్చిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం - ఎమ్మెల్యే నల్లమిల్లి

అనపర్తి, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో రాక్షస పాలకు స్వస్తి పలికి ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టి సుమారుగా వంద రోజులు పూర్తిచేసుకోవడం జరిగిందని, మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారధ్యంలో కూటమి ప్రభుత్వ పరిపాలన ప్రజలందరకు మేలు జరిగే విధంగా ఉందని, ఇది ప్రజల కోసం, ప్రజా ప్రయోజనాల కోసం పనిచేస్తున్న ప్రభుత్వమని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని కొప్పవరం గ్రామంలో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా అడుగులు వేస్తుందని, రాజధాని, పోలవరం ప్రాజెక్ట్, రహదారుల నిర్మాణం తదితర అవసరమైన పనులను పూర్తి చేసేందుకు కంకణం కట్టుకుందని, అందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వ ఉద్యోగులు కూడా జీతాల గురించి ఇబ్బంది పడేవారిని, ఓటమి ప్రభుత్వం ఏర్పడిందప్పటి నుండి మొదటి తారీకునే వారికి జీతాలు అందుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులకు గత ప్రభుత్వం అగౌరోపాలు చేసిందని, స్థానిక ప్రజాప్రతినిధులు అధికశాతం వైసీపీకి చెందిన వారు అయినప్పటికీ కూటమి ప్రభుత్వం వారికి తగిన గౌరవం ఇస్తుందని, 15వ ఆర్థిక సంఘ నిధులను నేరుగా పంచాయతీలకే ఇస్తున్న ప్రభుత్వం ఓటమి ప్రభుత్వమని అన్నారు. గత ప్రభుత్వం హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదమును అపవిత్రం చేసిందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారము మొదటి సంతకం మెగా డీఎస్సీపై చేస్తుందని, రెండవ సంతకం పెన్షన్స్ పెంపుపై చేయడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల రాష్ట్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఓటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఇది మంచి ప్రభుత్వమని, ప్రజలు మెచ్చిన ప్రభుత్వమని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా గురజాడ జయంతి

కైకలూరు,మేజర్న్యూస్: తెలుగు సాహిత్యాన్ని సూసంపన్న చేసిన మహాకవి గురజాడ అప్పారావు జయంతి కార్యక్రమాన్ని జాగృతి హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు. ముందుగా విద్యార్థులు చిత్రపటానికి పూలమాలలు వేసే ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం తెలుగు సాహిత్యంలో దేశమును ప్రేమించమన్నా పుత్తడి బొమ్మ, పూర్ణమ్మ, సారంగధర, వంటి రచనలు చేసిన మహోన్నత వ్యక్తి అని తెలిపారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పానే %శీ% జయ కిషోర్ బాబు మాట్లాడుతూ కన్యాశుల్కం నాటకం ద్వారా దురాచరులను తొలగించటం స్త్రీల విద్య అభ్యున్నతికి రచనలు ద్వారా ఎంతో కృషిచేసిన మహనీయుడని కొనియాడారు. అలాగే పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు మాట్లాడుతూ దేశమును ప్రేమించమన్నా%జూ% మంచి అన్నది పెంచమన్నా అనే పదాలకు అర్థాలను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంలో గురజాడ రాసిన అనేక పద్యాలను పాడారు. బాల్య వివాహాలు నిర్మూలన ఉద్యమంలో గురజాడ చేసిన సేవలను అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

కాకినాడ సెంట్రల్ వేర్‌హౌస్ గోడౌన్స్ కార్మికుల ఉపాధిని పరిరక్షించాలి

- రంబాల సతీష్ డిమాండ్

కాకినాడ,మేజర్న్యూస్ : కాకినాడ సెంట్రల్ వేర్‌హౌస్ గూడౌన్స్‌ను నిరుపయోగంగా రాష్ట్ర పరిపాలన యంత్రాంగం తయారు చేస్తుందని రెవల్యూషనరీ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి రంబాల సతీష్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ గోడౌన్‌లకు యదేచ్ఛగా స్టోరేజ్ లకు అవకాశం కల్పిస్తూ ప్రభుత్వ గూడౌన్స్ ను నిరుపయోగంగా ఉంటున్నాయని, కార్మికులు ఉపాధి కోల్పోయి దుర్భర జీవితాలను గడుపుతున్నారని రంబాల సతీష్ పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం తగు చర్యలు తీసుకోవాలని ప్రకటనలో డిమాండ్ చేశారు.

గోడౌన్‌లపై విజిలెన్స్ దాడులు

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : శుక్రవారం రాత్రి వరకు రీజనల్ విజిలెన్స్ ఎస్.పి.కె.ఎస్.ఎస్.వి.సుబ్బారెడ్డి ఆధ్వర్యములో తూర్పు గోదావరి జిల్లాలోని రాజమహేంద్రవరం ఎస్‌విజిఎం మార్కెట్‌లో గల పలు షాపులను విజిలెన్స్, ఫుడ్ సేఫ్టీ, లీగల్ మెట్రాలజి, శానిటరి మరియు పంచాయతీ అధికారులతోకలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించటమైనది. 1. రాయల్ ఏజెన్సీ హెూల్‌సేల్ & రిటైల్ షాపును తనిఖీ చేసిన అధికారులు సదరు షాపు మరియు గోడౌన్ నందు గల టాటా చక్రగోల్డ్ టి పొడి నమూనాలను విశ్లేషణ నిమిత్తం సేకరించియున్నారు. సదరు షాపు నందు మరియు గోడౌన్ నందు స్టాంప్ లేని వెయింగ్ మెషీన్‌ను ఉపయోగించడం మరియు కొన్ని ఉత్పత్తుల పై మెండిటరీ డిక్లరేషన్లు లేకపోవుట చేత లీగల్ మెట్రాలజి అధికారులు మూడు కేసులు నమోదు చేసియున్నారు. దుకాణం మరియు గోడౌన్లలో 6526 కిలోల ప్రభుత్వం చేత నిషేధించబడిన ప్లాస్టిక్ కవర్లు (అవి 75 మైక్రాన్ల కంటే తక్కువ) ఉన్నాయని గుర్తించి శానిటరీ ఇన్‌స్పెక్టర్ వారు మొత్తం రూ. 6,52,600 విలువైన స్టాక్‌ను స్వాధీనం చేసుకొని ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్- 2006 ప్రకారం రూ. 40,000/- జరిమానా విధించియున్నారు. సదరు షాపు నాకు ఎఫ్ఎస్-ఎస్ఎఐ లైసెన్స్ లేనందున ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఎఫ్ఎస్ఎస్ఎఐ చట్టం - 2006 ప్రకారం షోకాజ్ నోటీసును జారీచేసియున్నారు. జిఎస్‌టి పన్ను ఎగవేత మరియు పైన పేర్కొన్న లోపాలను నిర్ధారించడానికి జిఎస్‌టి అధికారులకు నివేదించబడుతుంది. ఇంటి పన్ను మరియు ట్రేడ్ లైసెన్స్ ఫీజును వసూలుకు చర్యలు తీసుకొనవలసిందిగా మున్సిపల్ అధికారులకు నివేదించబడుతుంది. 2.శ్రీ రామ ఎంటర్ప్రైజెస్ ను తనిఖీ చేసిన అధికారులు సదరు షాపు నందు గల ఉత్పత్తులపై మెండిటరీ డిక్లరేషన్లు లేకపోవుట చేతలి లీగల్ మెట్రాలజి అధికారులు రెండు కేసులు నమోదు చేసియున్నారు మరియు సదరు షాపు నందు గల టాటా చక్రగోల్డ్ టి పొడి నమూనాలను విశ్లేషణ నిమిత్తం సేకరించియున్నారు. 3.రిధిసిద్ధి ఏజెన్సీస్ ను తనిఖీ చేసిన అధికారులు సదరు షాపు నందు గల ఉత్పత్తులపై మెండిటరీ డిక్లరేషన్లు లేకపోవుట చేతలి లీగల్ మెట్రాలజి అధికారులు ఒక్క కేసు నమోదు చేసియున్నారు.ఈ తనిఖిలలో విజిలెన్స్ అధికారులు తాతారావు, నాగ వెంకటరాజు, విజయ్ కుమార్, నవీన్ కుమార్ మరియు ఫుడ్ సేఫ్టీ, లీగల్ మెట్రాలజి, శానిటరి మరియు పంచాయతీ అధికారులు పాల్గొన్నారు .

పౌష్టికాహార మాసోత్సవాల్లో గర్భిణీ స్త్రీలకు సీమంతాలు

తాడేపల్లిగూడెం, మేజర్న్యూస్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో జరుగుతున్న పౌష్టికాహార వారోత్సవాల్లో భాగంగా శనివారం 17,14,19 వార్డులలో చీర సారె అందించి సీమంతం కార్యక్రమాలు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, తాడేపల్లిగూడెం మాజీ మున్సిపల్ చైర్మన్ గొర్రెల శ్రీధర్ ఆధ్వర్యంలో వారి సొంత ఖర్చులతో గర్భిణీ స్త్రీలకు చీర సారేలతో సాంప్రదాయ పద్ధతిలో సీమంతాలు, చిన్నపిల్లలకు అన్నప్రాసణ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన స్త్రీలకు, అధికారులకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం పట్టణ మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, అంగన్వాడి టీచర్ల సిబ్బంది, సచివాలయ సిబ్బంది, టిడిపి జనసేన ఇన్చార్జిలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.